
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 5, అక్టోబర్ 2024 | 16 పేజీలు


## ఇండస్ట్రియల్ హబ్‌తో ఉద్యోగ అవకాశాలు



16లో.. పార్క్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్

## చౌటుప్పల్‌లో..

# ట్రిపుల్ ఆర్ జంక్షన్ టెన్షన్!




2 లో..



**చౌటుప్పల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** ప్రాంతీయ రింగ్ రోడ్డు ఉత్తర, దక్షిణ భాగాలను కలుపుతూ విజయవాడ-హైద్రాబాద్ 65 ప్రధాన జాతీయ రహదారిపై చౌటప్పల్‌లో జంక్షన్ నిర్మాణం కోసం ప్రభుత్వం ఇటీవల భూ సేకరణ చేపట్టింది. ప్రధాన రహదారికి ఇరువైపుల డంబెల్ ఆకారంలో చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చౌటుప్పల్, తాళ్లసింగారం, లింగోజిగూడెం గ్రామాల పరిధిలో ట్రిపుల్ ఆర్ జంక్షన్ నిర్మాణం కోసం మొదటగా 78 ఎకరాలను సేకరిస్తున్నట్లు ప్రాథమికంగా గుర్తులను ఏర్పాటు చేశారు. కానీ తీరా భూ సేకరణ ముందు జంక్షన్‌లో భూ సేకరణ పెంచుతూ 181 ఎకరాలకు హద్దులు ఏర్పాటు చేసి భూ సేకరణ చేపట్టారు. సువిశాలమైన 8 లైన్ల రోడ్డుతో ట్రిపుల్ ఆర్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలియవచ్చింది.ట్రిపుల్ ఆర్‌లో నిర్మిస్తున్న జంక్షన్లను ప్రస్తుతం ఔటర్ రింగు రోడ్డు నుంచి 40 కిలో మీటర్ల పైన భూ సేకరణ చేపడితే ఒక్క చౌటుప్పల్ జంక్షన్ వద్ద కేవలం 28 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేపట్టడం రాజకీయ వేడికి తెరలేపింది.

పాత డిజైన్‌లో 78 ఎకరాలు, నేడు 181 ఎకరాలకు పెంపు

సంక్షన్‌లో మాల్స్, మల్టీప్లెక్స్‌లకు ప్లాన్

కొత్త అలైన్‌మెంట్‌తో భారీగా నష్టపోతున్న రైతులు, ప్లాట్ల యజమానులు

ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు అఖిలపక్షం ప్రత్యేక ప్రణాళిక..!

## ఉద్యమానికి సిద్ధమవుతున్న

# గులాబీ దళం..!



2లో...

ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటుక సన్నద్ధం..!!

నల్లగొండ జిల్లా నుండే శ్రీకారం

కారుపార్టీ కొత్త వ్యూహం ఏంటి...?

**ప్రభాతవార్త, నల్లగొండ:**
తెలంగాణ కొత్త ప్రభుత్వ ఏర్పడి ఏడాది కావొస్తున్న ఎన్నికల నాట వేడి ఇంకా రాజుకుంటూనే ఉంది. పాలక ప్రతిపక్షాలు తగ్గేదేలె అంటున్నాయి. ఇలాంటి సందర్భంతో అత్యంత కీలకమైన స్థానిక ఎన్నికలు రాబోతుండటంతో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పక్కా వ్యూహం సిద్ధం చేసుకుంటుంది. ప్రభుత్వ వైఫలాల్యపై పోరుబాటకు సన ్నద్ధమవుతుంది. తనను పడగొట్టి కాంగ్రెస్ ఖిల్లా కట్టుకున్న ఆ జిల్లా నుంచే దాని ్న అమలు చేయబోతున్నట్లు సమాచారం...! రేవంత్ సర్కార వైఫల్యాలపై భారత రాష్ట్ర సమితి పోరాటానికి సిద్ధమవుతోంది.

## ప్రిన్సిపల్ సెక్రటరి ఆదేశాలు

# బేఖాతర్

జిల్లాలో ఆగని అనధికారిక వెంచర్ల అక్రమాలు

సమగ్ర విచారణకు ఆదేశించిన జిల్లా పంచాయతీ అధికారులు

క్షేత్రస్థాయి అధికారులు వెంచర్ల నిర్వహకులతో బేరాసారాలు

భువనగిరి, ప్రభాతవార్త : ప్రిన్సిపల్ సెక్రటరి ఆదేశాలను బేఖాతర్ చేస్తూ రియలెస్టేట్ వెంచర్ల నిర్వహకులు అధికారుల కన్నుసన్నుల్లోనే అనధికారిక వెంచర్లను జోరుగా నిర్వహిస్తున్నారు. ఫామ్‌ల్యాండ్ ముసుగులో కొంతమంది రియలెస్టేట్ నిర్వాహకులు వెంచర్లను నిర్వహిస్తూ 10 శాతం భూములను ఎగవేస్తూ దొడ్డిదారిన చట్టంలోని నిబంధనలను, లొసుగులను అడ్డం పెట్టుకుని గత కొంతకాలంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో అడ్డగోలుగా రిజిస్ట్రేషన్‌ల పర్వాన్ని కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.



GOVERNMENT OF TELANGANA
MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT DEPARTMENT

Memo No. 2461/Plg.III/2020, Dated: 09.07.2021

Sub: MA&UD Dept - Prohibition of registration of farm plots if the area of plot is less than 2000 sq.mts - Reg.

Ref: 1. The Telangana Municipalities Act, 2019
2. The Telangana Panchayat Raj Act, 2018
3. Memo No.G2/257/2019 Dated 26.08.2020 of Commissioner & I.G. Stamps & Registration Department

1. Telangana Municipalities Act, 2019 and the Telangana Panchayat Raj Act, 2018 provide for safeguards against registration of unapproved plots, sub-divisions, buildings and structures, etc.

2. In view of the above provisions, the IG Stamps and Registrations have issued orders vide reference 3rd cited prohibiting the registration of plots in the unauthorized layouts. This measure has given desired results to curb the unauthorized layouts. However it has come to the notice of the Government that some of the land owners / layout developers are still continuing with development of unauthorized layouts in the name of farm layouts and executing the register sale deed as 'farm plots' of 2 / 3 Guntas which needs to be curtailed.

3. Hence IG Registrations is requested to issue necessary instructions to all registering authorities not to allow registration of farm plots if the area of farm plot is less than 2000 sq.mts (20 Gts) and insist for approved layout copy if the farm plot abuts to a new road.

ARVIND KUMAR
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
Commissioner & Inspector General of Registration and Stamps, Telangana, Hyderabad
Copy submitted to Chief Secretary to Government, Revenue (Registration) Department
Copy to
The PS to Principal Secretary to CM
The OSD to Hon'ble Minister MA&UD
SC/SF

//FORWARDED :: BY:: ORDER//

2లో...

# చౌటుప్పల్‌లో.. ట్రిపుల్ ఆర్ జంక్షన్ టెన్షన్!

మొదటిపేజీ తరువాయి

ట్రిపుల్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులు, ప్లాట్ల యజమానులు పెగ్ మ్యాపింగ్ చేసే సమయంలో ఒక్క సారిగా వ్యతిరేకత వ్యక్తమైంది. తమ భూములు హై టెన్షన్ వైర్లు, జాతీయ రహదారి విస్తరణ సమయాల్లో సైతం భూములు కోల్పోయామని, నేడు తిరిగి ట్రిపుల్ ఆర్ రోడ్డు పేరా భూ సేకరణ పెంచి తమను తీవ్రంగా నష్టపోయేలా చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ సేకరణ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం ఆగస్టు 21న భారీ ఎత్తున పోలీసు రక్షణ ఏర్పాటు చేసుకుని పెగ్ మార్కింగ్ చేపట్టారు. పెగ్ మ్యాపింగ్ చేసిన నాటి నుంచి భూ నిర్వాసితులు అంచెలంచెలుగా భూ పోరాటం చేస్తూ వస్తున్నారు. మొదట ప్రతిపాదించిన 78 ఎకరాల్లోనే భూ సేకరణ చేపట్టాలని, రెండో ప్రతిపాధనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ మండల స్థాయిలో ధర్నాలు, ఆర్డిఓ కార్యాలయం ముట్టడి, అఖిలపక్షం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి, మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లకు వెళ్లి వారికి విన్నవించడం తదితర శాంతియుత పోరాటాలను చేపట్టారు. భూమిని నమ్ముకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించుకుంటున్న జాల మైసయ్య అనే రైతుకు ఉన్న 5 ఎకరాల భూమి ట్రిపుల్ ఆర్ నిర్మాణంలో పూర్తిగా కోల్పోతున్నాడు. ప్రత్యామ్నయంగా భూమి ఇవ్వాలని, లేని పక్షంలో బహిరంగ మార్కెట్‌లో భూ ధర చెల్లించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. జంక్షన్ పరిధిని 78 ఎకరాల నుంచి ఏకంగా 181 ఎకరాలకు పెంచడంతో రైతులు, పాట్ల యజమానులు సైతం తీవ్రంగా నష్టపోతున్నారని, మొదట నిర్ణయించిన అలైన్‌మెంట్‌ను మాత్రమే చేపట్టాలని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, రైతు సంఘం నాయకుడు బూర్గు కృష్ణారెడ్డిలు డిమాండ్ చేశారు. బహుళ అంతస్తులు ఎవ్వరి కోసమని, పేదలు తర తరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తరుణంలో ఒక్క సారిగా ఉన్న వ్యవసాయ భూములను కోల్పోవడం వారు వీధిపాలు కావడమేనన్నారు. నేడు బహిరంగ మార్కెట్‌లో భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో ప్రభుత్వం ట్రిపుల్ ఆర్ జంక్షన్‌లో ఇచ్చే పరిహారం ఏమాత్రం సరిపోదన్నారు.

**రీజినల్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ మార్చాల్సిందే : ఎంపీ రాజేందర్, మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, మాజీ మంత్రి గుంతకండ్ల**

చౌటుప్పల్ ప్రాంతంలో చేపట్టిన రీజినల్ రింగ్ రోడ్డు కోసం మొదట నిర్ణయించిన భూ సేకరణను కొనసాగించాలని, రెండో సారి చేసిన భూ సేకరణను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇటీవల అఖిలపక్షం ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద భారీ ధర్నాను చేపట్టారు. ఐక్య వేధిక నాయకులు చింతల దామోదర్‌రెడ్డి, బూర్గు కృష్ణారెడ్డి, బండారు నర్సింహా, గుజ్జుల సురేందర్‌రెడ్డి, మాటూరి బాలరాజుల నాయకత్వంలో రైతులు, ప్లాట్ల యజమానులు చేపట్టిన మహా ధర్నాకు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, జూలకంటి రంగారెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్, గాదరి కిషోర్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, బిఆర్ఎస్ నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, పల్లె రవికుమార్‌లు పాల్గొని సంఘీభావం తెలిపారు. ట్రిపుల్ ఆర్ భూ సేకరణలో ప్రస్తుతం మిగతా ప్రాంతాల్లో ఔటర్ రింగ్ రోడ్డుకు 40 కిలో మీటర్ల దూరం తీసుకున్న ప్రభుత్వం అందుకు భిన్నంగా చౌటుప్పల్ జంక్షన్ వద్ద కేవలం 28 కిలో మీటర్ల దూరంలో చేపట్టడం కొంత మంది స్వార్థం కోసమేనని వారు ఆరోపించారు. రీజినల్ రింగ్ రోడ్డులో భూములు, ప్లాట్లు కోల్ ్పతున్న రైతులకు న్యాయం జరిగేంత వరకు ఐక్య ఉద్యమాలను నిర్వహించేందుకు తాము సిద్ధమని వారు స్పష్టం చేశారు.





# ప్రిన్సిపల్ సెక్రటరి ఆదేశాలు బేఖాతర్

మొదటిపేజీ తరువాయి



వెంచర్లను నిర్వహించే నిర్వహకులు ప్రభుత్వం నుంచి అనుమతి పొందాలంటే ఆర్థిక భారం మోయడంతో పాటు సామాజిక అవసరాల నిమిత్తం గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు 10 శాతం భూములను వదిలిపెట్టాల్సి ఉంది. లక్షల రూపాయల విలువ చేసే భూములను వదిలి పెట్టాల్సి వస్తుందని రెవెన్యూ అధికారులను మజ్జిక చేసుకుంటూ నిబంధనలకు విరుద్దంగా ఫామ్‌ల్యాండ్స్ ముసుగులో గుంటలు గుంటలుగా భూములను రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. వాస్తవంగా రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరి జారీ చేసిన మెమో నెంబర్ 2461 ఆదేశాల మేరకు 20 స్వేర్ మీటర్‌లు లేదా 20 గుంటల లోపు ఫామ్‌ల్యాండ్స్ వ్యవసాయ ఫ్లాట్‌ల భూములను రిజిస్ట్రేషన్ చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినా యాదాద్రి భువనగిరి జిల్లాలో మాత్రం బీ.బీ నగర్, బొమ్మలరామారం, పోచంపల్లి, ఆలేరు, యాదగిరిగుట్ట, చౌటప్పల్, తదితర మండలాల్లో కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు తహసిల్దార్ కార్యాలయాలలో గుంటలుగా ధరణి రిజిస్ట్రసేన్ కేంద్రాల ద్వారా దర్జాగా రిజిస్ట్రేషన్‌లు చేయిస్తున్నారు. అనతికాలంలోనే గుంటలుగా మార్పిడి చేసుకున్న భూములనే అదే తహసిల్దార్ కార్యాలయాలలో వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా నాలా కన్వర్షన్ మార్పుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంతో పాటు ప్రభుత్వ నిబందనలను తుంగలో తొక్కుతూ గత కొంతకాలంగా సబ్ రిజిష్టర్ కార్యాలయాలల్లో దర్జాగా రిజిస్ట్రేషన్ పర్వాన్ని కొనసాగిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి నిబంధనలను అతిక్రమించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులపై కొరడా జలిపించాలన్న ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో అనుమతులు పొందిన వెంచర్లలో సామాజిక అవసరాల నిమిత్తం వదిలిపెట్టిన 10 శాతం మాటిగేజీ భూములను మాయ చేస్తున్న వివరాలపై సమగ్రమైన నివేదికలు తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా ... జిల్లా అధికారుల నుంచి ఆదేశాలు జారీ అయ్యి 20 రోజులు గడిచిపోతున్న క్షేత్రస్థాయిలో వెంచర్లను సందర్శించి వదిలిపెట్టిన 10 శాతం భూముల వివరాలపై కూపీ లాగి సమగ్రమైన నివేదికలను జిల్లా అధికారులకు పంపించాల్సిన మండల స్థాయిలోని కొంతమంది పంచాయతీ అధికారులు వెంచర్ల నిర్వహకులతో రాజీమార్గం కుదిర్చే ప్రయత్నాలు చేస్తుండడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. జిల్లా అదికారుల ఆదేశాల బేఖాతర్ చేయడంలో మరోమారు ప్రత్యేక మెమోలో తక్షణమే 10 శాతం భూములు మాయం అవుతున్నాయన్న వస్తున్న ఆరోపణలపై నివేదికలు పంపించాలంటూ మండల స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ అయినట్లు సమాచారం. రాజధానికి సమీపంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా ఉండడంతో బీబీ నగర్, యాదగిరిగుట్ట, బొమ్మలరామారం, పోచంపల్లి, ఆలేరు, భువనగిరి, చౌటుప్పల్, తదితర మండలాల్లో భూముల ధరలు అమాంతంగా పెరగడంతో రియలేస్టేట్ వ్యాపారులు ఈ ప్రాంతంపై కన్నేసారు. దొడ్డిదారి నిబంధనలను అడ్డం పెట్టుకోవడమే కాకుండా ఏకంగా ప్రిన్సిపల్ సెక్రటరి జారీ చేసిన ఆదేశాలను తుంగలో తొక్కుతూ అధికారుల కన్నుసన్నల్లో తహసిల్దార్ కార్యాలయాలలో ఫామ్‌ల్యాండ్ ముసుగులో భూములను రిజిస్ట్రేషన్ చేయిస్తూనే అవే భూములను తిరిగి అనధికాలంలోనే వ్యవసాయేతర భూములుగా మార్చుకుంటూ సబ్ రిజిష్టర్ కార్యాలయాలలో ఓపెన్ ప్లాట్‌లుగా హద్దులు నిర్ణయించుకుంటూ మూడు పువ్వులు, ఆరు కాయలుగా రిజిస్ట్రేషన్‌ల పర్వాలను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇటీవల జిల్లా పంచాయతీ అధికారి ప్రత్యేక దృష్టి సారించి నిబంధనలను తుంగలో తొక్కే అనధికారిక వెంచర్ల నిర్వహకులపై శాఖ పరమైన చర్యలు తీసుకున్నేందుకు ఉపక్రమిస్తే కొంతమంది రియలేస్టేట్ నిర్వహకులు తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి విచారణకు క్షేత్రస్థాయిలో రాకుండా అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇదిలా ఉండగా ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లపై ప్రభుత్వం ఒక వైపు కొరడా జులిపిస్తుంటే జిల్లాలోని కొన్ని మండలాల్లో మాత్రం అనధికారిక వెంచర్లను నిర్వహిస్తున్న రియలేస్టేట్ వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా అమాయకులకు భూములను అంటకడుతున్నారన్న ఫిర్యాదులు జిల్లా ఉన్నతాధికారులకు వెళ్ళిన సంఘటనలు లేకపోలేదు. జిల్లాలో అత్యధికంగా బీబీ నగర్ మండలంలో సుమారుగా 137, యాదగిరిగుట్ట మండలంలో 147, చౌటుప్పల్ మండలంలో 71, పోచంపల్లి మండలంలో 36, ఆలేరు మండలంలో 36 అనధికారిక వెంచర్లు కొనసాగుతున్నట్లు అధికార యంత్రాంగం గుర్తించినట్లు సమాచారం. ఇప్పటికైనా రాజకీయ ఒత్తిళ్ళకు తావు ఇవ్వకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ దొడ్డిదారి నిబంధనలను వెతుకుతున్న అక్రమార్కులపై ఏ మేరకు కొరడాలు జులిపిస్తారో వేచి చూడాల్సిందే.

# ఉద్యమానికి సిద్ధమవుతున్న గులాబీ దళం..!

మొదటిపేజీ తరువాయి

ప్రజావ్యతిరేక విధానాలతో పాటు మంత్రుల వ్యవహారశైలి, అవినీతి, ఆరాచకాలు, అవినీతిని ఎండగట్టే లక్ష్యంగా కార్యాచరణ రూపొందిస్తోంది. ప్రజా వ్యతిరేకను అనుకూలంగా మార్చుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తుంది. ఇప్పటి నుండే అనేక స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రజా క్షేత్రంలోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేసుకున్నట్లు సమాచారం. కదనరంగంలో దిగేందుకు అధినేతలు కేసీఆర్, కేటీఆర్ రెడి అవుతున్నారని తెలిసింది. నియోజకవర్గాల పర్యటనకు సిద్ధమవుతు ఇందుక మరోసారి నల్లగొండ నుంచే ఉద్యమానికి బీఆర్ఎస్ సిద్ధమవుతోందన్న టాక్ వినిపిస్తుంది. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌ల మధ్య వార్ నడుస్తోంది. రైతుబంధు, హైడ్రా వంటి కీలకమైన అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలపై బీఆర్ఎస్ నేతలు ముప్పేట దాడి చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరానికి సిద్ధమవుతోంది. ఇందుకు నల్లగొండ నుంచి శ్రీకారం చుట్టాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి 9నెలలు పూర్తవుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ ఎదురుదాడికి సిద్ధమవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలిరోజుల్లో ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని కేసీఆర్ భావించారు. ఈ తొమ్మిది నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టేందుకు బీఆర్ఎస్ కార్యచరణ రూపొందిస్తోందట. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైడ్రాపై బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డిలు ప్రభుత్వంపై విరుచుకపడుతున్నారు. హైదరాబాద్ జంట నగరాల పరిధిలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రాను అమలు చేసే అవకాశం ఉందంటూ బీఆర్ఎస్ ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తోంది. హైడ్రాను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా వ్యతిరేకతను పార్టీకి అనుకూలంగా మలుచుకోవాలని బీఆర్ఎస్ భావిస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ వైఫల్యాలు, మంత్రుల వ్యవహార శైలి, అవినీతి, అరాచకాలు, ప్రజల్లో వ్యతిరేకతపై పోరాటాలతో పాటు బీఆర్ఎస్ కేడర్‌లో జోష్ నింపే దిశగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ దిశానిర్ధేశ ం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి నివాసంలో జరిగిన ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశం జరిగింది. త్వరలో క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని బీఆర్ఎస్ భావిస్తోంది. అన్ని జిల్లాల నుంచి మం త్రుల అవినీతి, అరాచకాల వివరాలను సేకరిస్తోంది. అధికార దర్పం అహంకారంతో మంత్రులు విచ ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నట్లు బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అరాచకాలపై త్వరలోనే జిల్లాలోని పలు నియోజకవర్గాలో పర్యటించి ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ సిద్ధమవుతుంది. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై మరో ఉద యమానికి శ్రీకారం చుట్టడం కోసం బీఆర్ఎస్ నల్లగొండ నుంచి సమర శంఖం పూరించాలని భావిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నల్లగొండ జిల్లాలో మళ్లీ ఫ్లోరోసిస్ భూతం తెరపైకి వచ్చ్ిందన్న విషయాన్ని ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలని గులాబీ పెద్దలు క్యాడర్‌కు సూచిస్తున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్ని అంశాల్లో అడ్డగోలుగా వ్యవహరిస్తుండటంతో వారిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని బీఆర్ఎస్ భావిసో ్తంది. కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ప్రభుత్వంపై సమరానికి శ్రీకారం చుట్టాలని గులాభీ అధినేత కేసీఆర్ కానీ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టాలని జిల్లా నేతలు కోరుతున్నారు. ప్రభుత్వంపై యుద్ధం చేస్తూనే మరోవైపు పార్టీ బలోపేతంపై దృష్టి సారించింది. జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజవర్గాల్లో 11 కాంగ్రెస్ కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఉమ్మడి జిల్లాలో ఒంటరి పోరు సాగిస్తున ్న మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి మద్దతుగా పార్టీని బలోపేతం చేయాలని నిర్ణయించారు పార్టీ క్యాడర్‌కు భరోసానిస్తూ మరింత బలోపేతం చేసేలా కార్యచరణ చేపట్టాలని నిర్ణయించింది. రానున్న కాలంలో ప్రభుత్వంపై ప్రజల్లో మరింత వ్యతిరేకత రావడం ఖాయమని, అందుకు అనుగుణంగా పార్టీ కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని బీఆర్ఎస్ భావిస్తుంది.

# పోలీసు దెబ్బలకు మనస్థాపంతో యువకుడు ఆత్మహత్యయత్నం

డీజిల్ దొంగతనం చేశారని పోలీసులకు ఫిర్యాదు చేసిన క్రషర్ యజమాని

చేయని తప్పుకు పోలీసుల దెబ్బలు

క్రషర్ యజమానిని ఆరెస్టు చేయాలని ఎమ్మెల్యే మందుల సామెల్ డిమాండ్



**తిరుమలగిరి 04 ప్రభాతవార్త** చేయని తప్పుకు పోలీస్ స్టేషన్‌లో పిలిచి క్రషర్ యజమాని కొట్టించడంతో మనస్థాపం చెంది సెల్ఫీ వీడియో తీసుకోని ఉరేసుకోని కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న యువకుడి సంఘటన శక్రవారం జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే శాలిగౌరారం మండలం ఆకారం గ్రామానికి చెందిన టిప్పర్ డ్రైవర్ శెనిగ నాగరాజు తిరుమలగిరి మండలం తొండ గ్రామంలోని బాలాజీ క్రషర్ మిల్లులో గత కొంత కాలంగా టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. నాగరాజుతో పాటు మరో నలుగురు కలిసి డీజిల్ దొంగతనం చేశారని క్రషర్ యజమాని గొలుసుల వెంకన్న గురువారం తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వి.సురేష్ నాగరాజుతో పాటు డ్రైవర్లను పోలీస్ స్టేషన్‌కు పిలిచి విచారించారు. అలాగే డీజిల్ కొనుగోలు చేశారని ఆరోపణలు ఎదుర్కోన్న వ్యక్తిని కూడా పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. క్రషర్ యజమాని చెప్పిన మాటలతో ఎస్ఐ నాగరాజును డీజిల్ దొంగతనం చేశారని కొట్టినట్లు నాగరాజు అవమానం పోలీస్ దెబ్బలకు మనస్థాపం చెంది తన గ్రామానికి వెళ్లి సెల్ఫీ వీడియో తీసుకుంటూ పోలీసులు కొట్టిన దెబ్బలకు అవమానం భరించలేకనే ఉరి వేసుకున్నానని ఆ వీడియోలో చెప్పారు. టిప్పర్ డ్రైవర్లకు నాలుగు నెలల నుండి జీతాలు ఇవ్వాల్సి వస్తుందని క్రషర్ మిషన్ యజమాని వెంకన్న డ్రైవర్లపై పోలీస్ స్టేషన్‌లో తప్పుడు ఫిర్యాదు చేసిన క్రషర్ యజమానిని వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మెల్యే మందుల సామెల్ డిమాండ్ చేశారు. ఎస్ఐ వి.సురేష్ వివరణ : మండలంలోని తొండ గ్రామ శివారులో ఉన్న బాలాజీ క్రషర్ మిల్లులో టిప్పర్ డ్రైవర్లు డీజిల్ దొంగతనం చేశారని గొలుసుల వెంకన్న ఫిర్యాదు మేరకు డ్రైవర్ నాగరాజుతో పాటు మరో నలుగురిని తీసుకొచ్చి విచారించామని ఏలాంటి దెబ్బలు కొట్టలేదని తెలిపారు. విచారణలో డీజిల్ దొంగతనం చేసినట్లు తేలిందని యజమానిని కలిసి జరిగిన తప్పు సరిదిద్దుకుంటామని చెప్పారని తెలిపారు.

## మూసీ సుందరీకరణ అడ్డుకుంటే ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్ భూ స్థాపితం

: రామసాని నివాస్‌రెడ్డి



**బీబీనగర్, అక్టోబర్ 4 పభాతవార్త** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న మూసీ సుందరీకరణ ప్రాజెక్టును అడ్డుకుంటే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ భూ స్థాపితం అవుతుందని కాంగ్రెస్ నాయకులు రామసాని నివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నిజాం కాలంలో ఏర్పడిన మూసీ నది అప్పటి భాగ్యనగర్ ప్రజల దహార్తిని తీర్చేదని, తదనంతరం ఆయా ప్రభుత్వాల అధికారుల అసమర్ధ తతో కలుషితమయంగా మారిందన్నారు. మూసీ నదితో ఉప్పల్, ఘట్కేసార్, బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ, భువనగిరి, చౌటుప్పల్, రామన్నపేట మండలాలకు చెందిన రైతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 80 వేల ఎకరాల్లో పంటలు పండిస్తున్నారన్నారు. మూసీ కాలుష్యంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురౌతున్నారని, 2006లోనే నాటి కాంగ్రెస్ సీఎం వైస్.రాజశేఖర్‌రెడ్డి ఉప్పల్ చెరువు కట్ట వద్ద సుమారు రూ.300 కోట్లతో సినరీ ప్రాంతం ఏర్పటు చేశా రన్నారు. గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అదికారంలో ఉన్న సమయంలో మూసీ రివర్ ఫ్లాంట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి మూసీ సుందరీకరణ చేపడతామని ప్రకటనలకే పరిమితమైందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు రైతులు ఇకనూనా మూసీ కాలుష్యం నుంచి విముక్తుల లభిస్తుందనే కుంటే బిఆర్ఎస్ పార్టీ మూసీ కాలువ ఆక్రమణదారులను రెచ్చగొట్టి ప్రాజెక్టును అడ్డుకోవాలని చూస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ చర్యలను ప్రజలు గమనిస్తున్నత్నారని, రాబోయే రోజుల్లో ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పని చేస్తున్న బిఆర్ఎస్ పార్టీని భూ స్థాపితం చేయడం ఖాయమన్నారు. మూసీ ప్రాజెక్టు పై హైద్రాబాద్ నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాల్‌లో చేపట్టిన మూసీ నది పరివాహక సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

## కొనసాగుతున్న దుర్గామాత ప్రత్యేక పూజలు

*చౌటుప్పల్, అక్టోబర్ 4 పభాతవార్త*



చౌటుప్పల్ మండలంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి నవరాత్రోత్సవాలు కొనసాగు తున్నాయి. ఉత్సవాల్లో రెండో రోజు శుక్రవారం శ్రీ గాయత్రిదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సీతారామచంద్ర స్వామి దేవాలయంలో, వలిగొండ రోడ్డులోని బాలాజీ రామకృష్ణ దేవాలయంలో, మార్కండేయ దేవాలయంలో, గాంధీ పార్కు, ఆర్యవైశ్య సంఘం, దొరవారి ఇంటి వద్ద భవానీ యూత్ అసోసియేషన్, వలిగొండ రోడ్డులోని కెపిఆర్ నగర్‌లో దురా గ్దేవి ఉత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల వద్ద పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్కండేద దేవాలయంలో జరిగిన పూజల్లో కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, వనం ధనుంజయ్య, గోశిక వెంకటేశం, గోశిక నర్సింహా, భావనారుషి, బత్తుల యశ్వంత్, గోళి శ్రీను, బడుగు శ్రీరాములు, బాలరాజు, జయప్రకాష్, గోశిక స్వామి, భిక్షపతి, గోశిక రవి తదితరులున్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కాంశెట్టి చంద్రశేఖర్, మంచికంటి భాస్కర్‌గుప్తా, సోమారం సత్తయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, దాచెపల్లి శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, బొబ్బిళ్ల మురలి, తడకమల్ల శ్రీనివాస్, ఉప్పల కృష్ణ, కాంశెట్టి వెంకన్న తదితరులున్నారు.


## దుర్గామాతకు పూజలు నిర్వహించిన గోళి పింగల్‌రెడ్డి

**బీబీనగర్, అక్టోబర్ 4 పభాతవార్త** బీబీనగర్ మండలంలోని జైనపల్లి గ్రామంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపంలో గోళి పింగల్‌రెడ్డి శుక్రవారం అమ్మవారిని దర్శించుకని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచు తంతరపల్లి అంజయ్య, పంజాల పెంటయ్యగౌడ్, సింగల్‌విండో డైరెక్టర్ పంజాల సత్తయ్యగౌడ్, కాసుల రఘునందన్‌గౌడ్, ఎండి.మోయిన్, ఉత్సవ కమిటీ సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, తంతరపల్లి అమరలింగం, తంతరపల్లి శ్రీనివాస్, భానుప్రసాద్ తదితరులున్నారు.



## బిఆర్ఎస్ నేత సత్యనారాయణ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల దిగ్భ్రాంతి

**సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 4 పభాతవార్త** సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొప్పు సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం సత్యనారాయణ మృతదేహంపై మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. దాహణ సంస్కరణల నిమిత్తం సమకూర్చిన రూ.20 వేల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.






## ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

*మద్దిరాల, అక్టోబర్ 4 ప్రభాతవార్త:*



నిషేదిత నాటు సారాయి తయారు చేసిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఆఫీసర్ రామకృష్ణ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని చౌల్లతండా రాజునాయక్ తండా మామిళ్ల మడవ గ్రామపంచాయతీ ఆవాస ప్రాంతమైన దారావత్ తండా అంగోతుతండాలో సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలలో నిషేదిత సారాయి తయారు చేసిన విక్రయించిన నల్లబెల్లం పట్టిక అక్రమంగా సారాయి రవాణా చేసిన అమ్మిన చర్యలు తప్పవని అన్నారు. తనిఖీలో భాగంగా 300లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 30కెజీల బెల్లం, 10లీటర్ల సారా రెండు కేజీల పట్టిక స్వాధీనం చేసుకొని సీల్ చేసి స్వాధీనం చేసుకున్నారు. ఆ తండాలకు చెందిన దారావత్ భద్రమ్మ, హేమ నాయక్, దారవత్ దస్రు, కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. తుంగతుర్తి సివిల్ సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ మెతుకు వీరన్న, ఎక్సైజ్ తుంగతుర్తి ఎస్ఐ మూర్తి, సూర్యాపేట టౌన్ ఎక్సైజ్ ఆఫీసర్ సరేంద్ర బెనర్జీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*మద్దిరాల, అక్టోబర్ 4 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ముకుందాపురం జి.కొత్తపలిత్ల గుండా ప్రవహిస్తున్న పాలేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఎస్ఐ వీరన్న పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.

## ఎల్లగిరి రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

*చౌటుప్పల్, అక్టోబర్ 4 పభాతవార్త*

చౌటుప్పల్ మండలం ఎల్లగిరి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిట్యాల నుంచి హైద్రాబాద్‌కు ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకుని వెల్తున్న సమయంలో ఎల్లగిరి సమీపంలోకి వచ్చిన సమయంలో అటువైపుగా అతి వేగంగా, అజాగ్రత్తగా వచ్చిన కారు ఆటోను వెనుకనుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో నడుపుతున్న మట్టిపల్లి నర్సింహా(46) రోడ్డుపై పడి తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికురాలు బరాల లక్ష్మమ్మకు గాయాలు కాగా హైద్రాబాద్ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.



## మానబంగం,అట్రాసిటీ కేసులో నిందితుడికి ll సంవత్సరాల జైలు శిక్ష,జరిమానా

**త్రిపురారం,4అక్టోబర్,ప్రభాతవార్త:** మానభంగం,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులో నేర నిరూపణ కావడంతో నిందితుడికి జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ న్యాయస్థానం శుక్రవారం 11సంవత్సరాల జైలు శిక్ష,3వేల రూపాయలు జరిమానా విధించినట్లు నాటి ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అభంగాపురం గ్రామానికి చెందిన కడియం సుధాకర్ 2016లో అదే గ్రామానికి చెందిన దళిత యువతిని మానబంగం చేసి, కులం పేరుతో ధూషించిన కేసులో నాటి ఎస్ఐ దోటి యాలాద్రి కేసు నమోదు చేయగా,దీనిపై మిర్యాలగూడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎస్.గోపాల్ రావు ఆధ్వర్యంలో వాంగ్మూలాలను నమోదు చేసుకొని విచారణ చేపట్టగా నేరం ఋజువు కావడంతో జిల్లా ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానంలో ప్రభుత్వ న్యాయవాది ఆర్.అఖిల బాధితురాలి తరుపున తన వాదన వినిపించగా, లైసెన్ ఆఫీసర్లు పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్, పి.సైదులు బాధితురాలికి న్యాయ సహాయం అందించడంలో సహ కరించారని, కేసును విచారించిన జిల్లా అదనపు రెండవ న్యాయమూర్తి ఎన్.రోజా రమణి నిందితుడికి శిక్ష ఖరారు చేసినట్లు ఆయన తెలిపారు.

# నిబంధనలు పాటించని డ్రైవర్లపై కఠిన చర్యలు

**కోదాడ ప్రభాతవార్త:** ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించనట్లయితే సదరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ రాము అన్నారు. శుక్రవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ట్రాఫిక్ ఎస్ఐ రవాణా శాఖ అధికారి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణికులకు గమ్యస్థానాలకు చేర్చా లన్నారు. మద్యం సేవించి ఆటోలను నడపవద్దన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్నట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున పరిమిత ప్రయాణికులు మాత్రమే ఆటోలో ఎక్కించుకోవాలన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ అతివేగంగా ఆటోల నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్క ఆటో



డ్రైవర్ యూనిఫామ్‌ను ధరించడమే కాకుండా వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువ పత్రాలను తమ వెంట కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించని డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ.. తమలో చదువు రానివారు ఉన్నందున వారికి డ్రైవింగ్ లైసెన్సు ను ఇప్పించే అవకాశాలను పరిశీలించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ ఆర్టిఓ, జిలాని, ఆటో డ్రైవర్లు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక

**నడిగూడెం,అక్టోబర్4,(ప్రభాతవార్త :**



సూర్యాపేట జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ్‌నాయక్ శుక్రవారం ఎన్నికయ్యారు. జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కే.శ్రీధర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం వారిని లెక్చరర్లు ఘనంగా సన్మానించారు. కళాశాల అభివృద్ధికి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు పాల్గొన్నారు.

## కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

**నడిగూడెం,అక్టోబర్4,(ప్రభాతవార్త :**




స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం సర్వసభ్య సమావేశం శుక్రవారం చైర్మన్ కొల్లు రామారావు అధ్యక్షతన జరిగింది. కోరం పూర్తికాక సమావేశం వాయిదా వేసినట్లు సీఈవో కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పాలకవర్గం నిర్ణయం మేరకు తిరిగి సర్వసభ్య సమావేశం జరిగే తేదీని త్వరలో ప్రకటిస్తామని అన్నారు. కొన్ని గ్రామాల రైతులకే సమాచారం ఇచ్చి మిగిలిన గ్రామాల రైతులకు సమాచారం ఇవ్వకపోవడంతో సభ్యులంతా హాజరు కాలేకపోయారని పలువురు సభ్యులు పేర్కొన్నారు. రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపిస్తూ కార్యాలయం ముందు రైతులు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో పట్టాదారుపాస్‌పుస్తకాలు ఉన్న రైతులందరికి ఎరువులను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పాల్గొన్నారు.

## గాయత్రి దేవి అమ్మవారికి పూజలు

**మునగాల ప్రభాతవార్త:** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గాయత్రీ దేవి అమ్మవారి పూజ కార్యక్రమాలు చేపట్టారు. రెండవరోజు అమ్మవారు గాయత్రీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. కమిటీ సభ్యులు అమ్మవారి ఏర్పాట్లలో నిమగ్నమై భక్తులకు ఎలాంటి అసౌకర్యం గురికాకుండా ప్రత్యేక శ్రద్ధ చూపించారు. స్థానిక కనకదుర్గ దేవాలయంలో ఆలయ అర్చకులు కంచాల శ్రీనివాస్ చార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం, ఒకరికి గాయాలు

**మునగాల ప్రభాతవార్త:**






జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగిన ఒకరు గాయాల పాలైన సంఘటన మండల పరిధిలోని ఆకు పాములలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్తున్న డీసీఎం ముందు వాహనాన్ని ఢీకొట్టడంతో డీసీఎం డ్రైవర్‌కు కాళ్ళు విరిగినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో డీసీఎం వెనుక నుండి రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొట్టడం జరిగింది. బస్సును డీసీఎం రెండు బస్సులు ఢీకొట్టినప్పటికి ప్రమాదం భారీగా జరిగినప్పటికీ ఒక్కరికి గాయాలు కావడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంతో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై ప్రవీణ్ కుమార్ చర్యలు చేపట్టారు.

## రోడ్డు నిర్మాణానికి మోక్షం ఎప్పుడో..?

**నడిగూడెం,అక్టోబర్4,(ప్రభాతవార్త :** మండలంలోని నారాయణపురం గ్రామం క్రాస్ రోడ్డు నుంచి కిలోమీటర్ రోడ్డు కంకర తేలి అధ్వానంగా తయారైంది. రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. అధికారులకు పలు సార్లు విన్నవించినప్పటికి బీటీ రోడ్డు నిర్మాణం, చేపట్టకపోవడంతో ప్రజల ఇబ్బందులు తొలగడం లేదు. యేండ్ల రతబడి రోడ్డు గుంతలు పడి అధ్వానంగా తయారైంది. నిత్యం ఈ రహదారి గుండా మండలంలోని ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రద్దీగా ఉండే రహదారి అధ్వానంగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు పూర్తిగావించాలని ప్రజలు కోరుతున్నారు.

## గాయత్రిదేవిగా భక్తులకు దర్శనం

**నడిగూడెం,అక్టోబర్4,(ప్రభాతవార్త :** శరన్నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజైన శుక్రవారం దుర్గాదేవి గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చొని పూజారులు ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. నడిగూడెం, రామాపురం, తెల్లబెల్లి, రత్నవరం, సిరిపురం, వల్లాపురం, తదితర గ్రామాల్లో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. రోజుకో అవతారంలో దుర్గాదేవి భక్తులకు దర్శనమిస్తున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపడుతున్నారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

# బతుకమ్మ వేడుకలు

**నడిగూడెం,అక్టోబర్4,(ప్రభాతవార్త :**



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఒక చోట ఏర్పాటు చేసి చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ వేడుకలను జరుపుకున్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. బతుకమ్మ పండుగ ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయనాయక్, ఎన్ఎస్ఎస్ అధికారులు జానిపాషా, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు.

## తాడ్వాయిలో వనభోజన కార్యక్రమం

**మునగాల ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాడ్వాయిలో శుక్రవారం వనభోజన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. రైతులు ట్రాక్టర్లకు ప్రబలు ఏర్పాటుచేసి గ్రామంలోని పురవీధుల గుండా తిప్పుతూ పూజలు చేపట్టారు. గడపగడపన నైవేద్యాలు అందించడం జరిగింది. అనంతరం వనభోజనాలకు వ్యవసాయ పొలాల వద్దకు వెళ్ళి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు.

## దరఖాస్తులు చేసుకున్న లేఔట్లు పరిశీలన

**మునగాల ప్రభాతవార్త:**



దరఖాస్తు చేసుకున్న లేఔట్లను మండల అధికారులు కలెక్టర్ ఆదేశాల మేరకు మునగాల మండలం లో పరిశీలించారు. అనుమతి లేని గ్రామపంచాయతీ లేఅవుట్స్ ప్లాట్లు రెగ్యులరైజేషన్‌లో భాగంగా మొత్తం 1158 దరఖాస్తులు వచ్చి ఉన్నాయి. అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ శాఖ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ విచారణలు జరుపుతున్నారు. విచారణ సమయంలో దరఖాస్తుదారులు అందుబాటులో ఉండి తమ వద్దనున్న ఆధారాలను చూపవలసిందిగా కోరారు. రెగ్యులరైజ్ చేసు కోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉప కార్యనిర్వహణాధికారి మండల ప్రత్యేక అధికారి శిరీష, తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఇరిగేషన్ ఏఈ వినయ్, డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రామారావు, కార్యదర్శులు చంద్రశేఖర్, నాగరాజు, వెంకటేశ్వర్లు, కవిత తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు

**కోదాడ ప్రభాతవార్త:** పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో ఒక దుకాణంపై అంతస్తులో పేకాట ఆడుతున్న వ్యక్తులను అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ రాము తెలిపారు. శుక్రవారం సాయంత్రం సూర్యాపేట రోడ్‌లోని శ్రీ రాజ్యలక్ష్మి సీడ్స్, ఫెస్టిసైడ్ షాప్ యొక్కపై అంతస్తు నందు ప్రభుత్వ నిషేధిత అందర్-బాహర్ పేకాట ఆడుతున్నారని సమాచారం రాగా టౌన్ సిఐ ఆదేశానుసారంగా టౌన్ ఎస్సై రంజిత్ రెడ్డి, సిబ్బందితో వెళ్ళి రైడ్ చేయగా పోలీసు వారి రాకను పసిగట్టిన ముగ్గురు వ్యక్తులు పారిపోగా, బానోతు రూప్లా, చింతల నాగేశ్వర్ రావు, బాణోతు బాలు, పాయలి వెంకటేశ్వర్లు, బాణోతు వీరన్న అనే వారు పట్టుబడ్డారు. వారి వద్ద నుండి రూ.10,200 నగదు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన ఇంటి యజమాని ముక్కా వేణు, నరసింహారావ్, విజయ్ అనే వారితో సహా 8 మందిపై కేసు నమోదు చేసినట్లుగా ఆయన తెలిపారు.

## ములుగు డిపీఓను పరామర్శించిన మంత్రి సీతక్క

**ములుగు, అక్టోబర్ 4, (ప్రభాతవార్త :** ములుగు జిల్లా డిపీఓగా పనిచేస్తున్న ఒంటేరు దేవరాజ్ తండ్రి ఒంటేరు సారయ్య ఇటీవల మరణించగా, విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క వారి కుటుంబాన్ని పరామర్శించి, మృతుడు సారయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అశ్వరావుపల్లి రిజర్వాయర్ నీటిలో కొట్టుకపోయిన పాడిగేదెలు మృతి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుకు వెళ్లే కాలువలోకి సంబంధిత అధికారులు అకస్మాత్తుగా నీరు వదలడంతో కాలువ పక్కన గడ్డి మేస్తున్న మండలంలోని జాఫర్‌గూడెం గ్రామానికి చెందిన కావటి మహేందర్‌కు చెందిన ఆరుపాడిగేదెలు నీటి ప్రవాహ వేగానికి తట్టుకోలేక కొట్టుకపోగా అందులో నాలుగు పాడిగేదెలు మృతిచెందాయి. రెండుపాడిగేదెలు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. మృతిచెందిన నాలుగు పాడిగేదెల విలువ సుమారు రూ.3లక్షలు ఉంటుందని బాధిత రైతు కావటి మహేందర్ రోధిస్తూ తెలిపాడు. రిజర్వాయర్ నీటిని కాలువలోకి అకస్మాత్తుగా వదలడంతో నీటిలో కొట్టుకపోయిన నాలుగు పాడిగేదెలు మృతి చెందిన బాధిత రైతు కుటుంబానికి ప్రభుత్వం తగిన ఆర్థికసహాయం అందించి ఆదుకోవాలని జాఫరగూడెం గ్రామస్థులు కోరుతున్నారు.

## జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జీ.చీన్యా అధ్యక్షతన బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, కళాశాల మహిళా లెక్చరర్లు, అధ్యాపకులు మహిళా బోధనేతర సిబ్బంది, అందరూ కలిసి వేడుకలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. విద్యార్థినిలు, అధ్యాపకురాళ్ళు, నాన్ టీచింగ్ స్టాఫ్‌లు బతుకమ్మ తిరుగుతూ ఆటపాటలతో అలరించారు. కళాశాల ప్రాంగణంలో గల సరస్వతి దేవి విగ్రహం వద్ద కళాశాల ప్రిన్సిపల్ చీన్యా పూలమాల వేసి అలంకరించారు. ఈ సందర్భంగా చీన్యా మాట్లాడుతూ .. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ప్రతి రూపం, బతుకమ్మ సంబురాలు ఘనంగా తెలంగాణ ఆడపడుచులు ప్రపంచంలో నలుమూలల్లో బతుకమ్మ సంప్రదాయాలను అట్టహాసంగా నిర్వహిస్తారని, ఈ తరుణంలో కళాశాలలో బతుకమ్మ జరుపుకోవడం, సంతోషంగా ఉందని అన్నారు. ఏజీఎంవో సీ.హెచ్.నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పీవో జీ.శ్రీనివాస్, సీనియర్ అధ్యాపకులు ఎన్.ఎస్.కుమార్, పీ.వీ.ఎస్.ఎన్.మూర్తి, కొండా ముకుందం, లైబ్రరీయన్ పద్మావతి, సాహితి, నరేష్, జరీనా, భాను, శివ, ప్రసాద్, రేష్మ, లక్ష్మి దీపిక, రమేష్, దివ్య, నాన్ టీచింగ్ స్టాఫ్ ఉమా, ఆదిలక్ష్మి, లక్ష్మయ్య, సాయి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీసీసీ కార్మికుల పక్షాన పోరాడేది సీఐటీయూ మాత్రమే

**-సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.బి.నర్సారెడ్డి**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

జీసీసీ కార్మికుల సమస్యలపై పోరాడేది ఒక సీఐటీయూ మాత్రమే అని ఆ సంఘం పట్టణ కన్వీనర్ ఎం.బి.నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం జీసీసీ హమాలీ కార్మికులు గత అనేక సంవత్సరాలుగా సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి తమ వేతన ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంలో జరుపుకున్న విజయోత్సవాల్లో భాగంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.బి.నర్సారెడ్డి వారి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ .. జీసీసీ కార్మికులు గత అనేక సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు చేసిన ఫలితంగా ఈ రోజున కార్మికులందరికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించబడిందని, పీఎఫ్ఈఎస్ఐ సౌకర్యం కోసం అనేకసార్లు ధర్నాలు, నిరసనలు, నిరాహార దీక్షలు చేసిన ఫలితంగా మూడవ తేదీన హైద్రాబాద్ కమిషనర్ కార్యాలయంలో వేతన ఒప్పందం కుదిరిందని గుర్తు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంలో కార్మిక చట్టాలను కోడ్‌లుగా మార్చిన విధానాన్ని వ్యతిరేకిస్తూ భవిష్యత్తులో రద్దయ్యేదాక పోరాడుతామని అన్నారు. జీసీసీ హమాలీ నాయకులు సుబ్రహ్మణ్యం, ప్రసాద్, లోకేష్, ముక్తేశ్వరరావు, శేషు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి అండగా ఉంటా

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**- పగిడేరులో బీఆర్ఎస్‌పార్టీ నుంచి 60కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :



రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలకు, పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై అభిమానంతో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌పార్టీలో చేరిన ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం పగిడేరు ఎస్సీ కాలనీలో నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిఒక్క పథకం అర్హులకు అందేలా కృషిచేస్తానన్నారు. తొలుత బీఆర్ఎస్‌పార్టీని వీడి కాంగ్రెస్‌పార్టీలో చేరిన 60కుటుంబాల వారిని ఎమ్మెల్యే పాయం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మాజీ సర్పంచ్ తాటి భిక్షం, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు ఏరియా జీఎంకు అఖిలపక్ష కార్మికసంఘాల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ప్రైవేటు సెక్యూరిటీగార్డుల నియామకాల్లో అవినీతికి పాల్పడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, ఉపాధి కోల్పోయిన వార్డుబాయ్‌లకు, ఉపాధి కోసం ఎదురుచూస్తున్న పీడీఎఫ్‌లకు న్యాయం చేయాలని కోరుతూ ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షకార్మికసంఘాల నాయకులు వి.కృష్ణంరాజు, ఎస్.గట్టయ్యయాదవ్, ఆదెర్ల సురేందర్, కె.శ్రీలత, వి.వెంకటరత్నం, ఎస్కే నాసర్‌పాషా, కిషన్‌నాయక్, కుమారస్వామి, మంగీలాల్, అవినాష్ పాల్గొన్నారు.



## ఆందోళన ఉధృతం చేస్తాం

**- విద్యుత్ జేఏసీ హెచ్చరిక**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :

రామ గుండంలో నిర్మించ తలపెట్టిన 800మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సింగరేణి, జెన్కో సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించాలని చూస్తే ఆందోళన ఉధృతం చేస్తామని తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం జేఏసీ ఆధ్వర్యంలో బీటీపీఎస్ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామగుండంలో నిర్మించబోయే 800మెగావాట్ల విద్యుత్ ప్లాంటును జెన్కో ఆధ్వర్యంలోనే నిర్మించాలన్నారు. విద్యుత్ కేంద్రాన్ని జెన్కో, సింగరేణి సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించాలని రాష్ట్రప్రభుత్వం, ఇంధనశాఖ నిర్ణయం తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నా మన్నారు. ఈ నిర్ణయాన్ని వెనకకు తీసుకునే వరకు జేఏసీ ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఇతర సంస్థలకు భాగస్వామ్యం కల్పించడం సరైన చర్య కాదని అన్నారు. జేఏసీ నాయకులు బి.రవిప్రసాద్, సీహెచ్.రాజబాబు, రవితేజ, వి.ప్రసాద్, కె.ప్రేమ్‌కుమార్, వెంకట్‌రాం, వీరస్వామి, రామచందర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుడి మృతిపట్ల ఎమ్మెల్యే నివాళులు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు కలకుంట్ల వెంకటయ్య అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. ఈవిషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి వెంకటయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, మాజీ సర్పంచ్ ప్రభుదాస్, భూక్య జూంలాల్‌నాయక్, చెన్నూరి సంజీవులు, తాళ్లపల్లి రాజేశ్వర్, వంగ రామరాజు, శ్రీనివాస్‌రెడ్డి, బూస యాదయ్య, నేతు సత్తయ్య, అంకం శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు అంకం రాజారాం, పాండ్యాల రాజు, సిద్దని మహిపాల్, చింతల జైపాల్, దయాకర్ పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డి కోలుకోవాలని కాంగ్రెస్‌శ్రేణుల పూజలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



పాలకుర్తి మండలకేంద్రంలో నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకురినత, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల ఝాన్సీ రెడ్డి వ్యక్తిగత సహాయకులు దొంతి విజయేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు అభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ సర్పంచ్‌లు వీరమనేని యాకాంతరావు, పోగు శ్రీనివాస్, పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్, నాయకులు బిర్రు సోమేశ్వర్, పెనుగొండ రమేష్, బోనగిరి సాగర్, గోనె మహేందర్‌రెడ్డి, బైకాని ఐలేష్‌యాదవ్, చిక్కుడు రాములు, గాదెపాక ఎల్లయ్యలతోపాటు కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు పూజలు నిర్వహించారు.

## పదోన్నతుల కోసం ఆపరేటర్లకు ఇంటర్వ్యూలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 బేస్‌వర్క్‌షాప్ నందు శుక్రవారం కొత్తగూడెం రీజియన్‌స్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఈపీ ఆపరేటర్లకు సీగ్రేడు పదోన్నతి కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. కొత్తగూడెం రీజియన్‌స్థాయిలో మణుగూరు, సత్తుపల్లి, కొత్తగూడెం, ఇల్లందు ఏరియాల్లో పనిచేస్తున్న 2 సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసి పదోన్నతి కోసం దరఖాస్తు చేసుకున్న డీగ్రేడ్ ఈపీ ఆపరేటర్లకు మౌఖిక, ప్రాక్టికల్ టెస్ట్ నిర్వహించి, ఇంటర్వ్యూల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి పదోన్నతులు కల్పిస్తూ ఖాళీల అవకాశాన్ని బట్టి సీగ్రేడు ఈపీఆపరేటర్లుగా నియమించడం జరిగిందని ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్, ప్రాజెక్టు ఇంజనీరు వీరభద్రుడు, ఎస్ఈ సుదర్శన్‌రెడ్డి, ఎస్.ప్రవీణ్‌కుమార్, కృష్ణ, సీహెచ్.వెంకటేశ్వర్లు, సింగు శ్రీనివాస్, పాల్గొన్నారు.

# బాలిక అదృశ్యం... కేసు నమోదు

<u>చిట్యాల రూరల్,అక్టోబర్ 04, ప్రభాతవార్త:</u>

బాలిక అదృశ్యమైన ఘటన చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మండలంలోని ఒక గ్రామానికి చెందిన 17ఏళ్ళ మైనర్ బాలిక గతనెల 26వ తేదిన ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా సమాచారం ఇవ్వకుండా ఇంటి నుండి బయటకు వెళ్ళింది. తెల్లవారుజామున తల్లిదండ్రులు నిద్రలేచి చూసేసరికి కూతురు కనిపించకపోవడంతో తెలిసిన వారిని స్నేహితులు, బంధువుల నివాసాలలో ఎంత వెతికిన ఫలితం లేకపోయింది. దీంతో బాలిక తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నకిరేకంటి ధర్మా తెలిపారు.

# అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజి వ్యవస్థ

### రోగాల బారిన పడుతున్న ప్రజలు
### పట్టించుకోకపోతే పోరాటాలు తప్పవు



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 04 ప్రభాతవార్త** మండలంలోని యల్లారెడ్డి గూడెం గ్రామంలో అస్తవ్యస్తంగా మారి డ్రైనేజీ వ్యవస్థ కారణంగా విషపూరితమైన దోమలు వ్యాపించి ప్రాణాంతక మైన వ్యాధుల బారిన పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేసు ్తన్నారు బిఎస్పీ జిల్లా నాయకులు మేడి వాసుదేవ్.ఒక సరైన శాశ్వత డ్రైనేజీ నిర్మాణం లేకపోవడంతో ఇంతటి దారుణ స్థితి ఏర్పడిందని, తక్షణమే గ్రామ పంచాయితీకి వచ్చిన 60 లక్షల రూపాయల ఆదాయంలో కొంత భాగాన్ని గ్రామ అభివృద్ధికి వినియోగించాలని , ఈ విషయమై గ్రామ ప్రజలు, నాయకులు, యువత పార్టీలకతీతంగా ముందుకు వచ్చి శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేయాలని కోరారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని లేదంటే పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు.జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా విషయాన్ని తీసుకువెళతామని అన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

<u>నార్కట్‌పల్లి, అక్టోబర్ 04 ప్రభాతవార్త</u>



గత పన్నెండు సంవత్సరాలుగా మండల కేంద్రంలోని పదమూడవ వార్డులో నెలకొల్పుతూ ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ దేవి నవరాత్రి ఉత్స వాలలో భాగంగా ప్రతి సంవత్సరం అమ్మవారికి తమ వంతు సహ కారంగా ఆర్థిక , హార్ధిక సహకారం అందిస్తూ నిర్విరామంగా అమ్మవారిని పూజిస్తున్న భక్తులు హాలియాకు చెందిన పంచాయితీ రాజ్ డిఈ తోట రామాంజనేయులు సంధ్య గురువారం నవరాత్రి ఉత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ప్రతి సంవత్సరం ప్రత్యేక ఆకర్షణతో అమ్మవారి మండపాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఎంతో ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం కమిటి ప్రత్యేకత.ఈ సంవత్సరం కలకత్తా సెట్టింగ్ ప్రత్యేక ఆకర్షణగా మండపాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో కమిటి సభ్యులు దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు కమిటి సభ్యులు.



# భారీ వర్షానికి కూలిపోయిన మొద్దులకు వేలంపాట

<u>కేతేపల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త:</u>

కేతేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ మరియు గ్రంథాలయంలో గల చెట్లు భారీ వర్షానికి కూలిపోయినందున వాటి మొద్దులు గ్రామపంచాయతీ తరపున వేలం పాటకు నిర్ణయించనైనది. కావున నేడు ఉదయం 11 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు స్థానిక స్పెషల్ ఆఫీసర్ ఎన్.మధుసూదన్‌రెడ్డి తహశీల్దార్ కేతేపల్లి అధ్యక్షతన వేలం పాట వేయబడును. ఆసక్తిగలవారు వేలం పాటలో డిపాజిట్ రుసుము రూ.1000 చెల్లించి పాల్గొనగలరని తెలిపారు.

# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి ప్రముఖ గాయిని వేముల పుష్పక్క

<u>కట్టంగూర్, అక్టోబర్ 4,ప్రభాతవార్త</u>



మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ప్రముఖ గాయిని, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్పక్క పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో కైతపురం సైదులు సతీమణి నూతనంగా ఏర్పాటుచేసిన కిరాణ దుకాణాన్ని ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా తొలుత కొనుగోలు చేసి వ్యాపారం మంచిగా జరుగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మండల కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి శివశంకర్, చెరుకు



సైదులు, మర్రి రాజు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశిస్సులు అందరిపై ఉండాలి

<u>పెన్‌పహాడ్,4అక్టోబర్,ప్రభాతవార్త:</u>



దుర్గామాత ఆశిస్సులు అందరిపై ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని కాంగ్రెస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశవులు , మాజి జడ్పీటిసి పిన్నమనేని కోటేశ్వర్‌రావు,గ్రామ శాఖ అధ్యక్షులు దొంగరి సైదులు అన్నారు.దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు మండలంలోని అన్ని గ్రామాల్లో వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా కనకదుర్గ అమ్మవారు ప్రత్యేక పూజలు అందుకున్నారు.మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ కనకదుర్గామాత నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత 2వ రోజు వేదపండితులు నరేందర్ స్రవంతిల అర్చన వేదమంత్రాలతో గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది.గ్రామానికి చెందని బొలిశెట్టి సైదులు సత్యవతి దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 12 వరకు నిర్వహించనున్నట్లు పురోహితులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిట్టు కోటేశ్వరరావు,పిన్నని సైదులు,దొంగరి సోమేశ్వరరావు, ఆర్తి కోటయ్య,ఆర్తి శ్రీను,పిన్నని సందీప్,గోపగాని శ్రీనివాస్,గుగ్గిళ్ల శాంసన్,మనోజ్,భక్తులు ,తదితరులు పాల్గొన్నారు.

# కంకణాల దశరతమ్మ మృతి బాధాకరం

### ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి,4అక్టోబర్,ప్రభాతవార్త:** కంకణాల దశరతమ్మ మృతి బాధాకరమని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.చింతపల్లి తాజా మాజి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకొని శుక్రవారం వారి స్వగృహం గొల్లపల్లి గ్రామానికి చేరుకొని దశరతమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు బాలు నాయక్.అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.వారి వెంట నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషనం,మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ రెడ్డి, నాయిని మాధవరెడ్డి, మాజి ఎంపిపి భవాని పవన్ కుమార్, మాజి జెడ్పీటిసి హరినాయక్, ఎరుకల వెంకటయ్యగౌడ్, యాదిగౌడ్, నల్లర మోహన్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కొండల్ యాదవ్, ప్రసాద్, రవీందర్‌గౌడ్, ప్రజా ప్రతినిధులు ,నాయకులు, వివిదఅనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్యశిబిరం

<u>చింతపల్లి,4అక్టోబర్,ప్రభాతవార్త:</u>




చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం వింజమూరు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండ లైన్స్ క్లబ్ అధ్యక్షులు వసుకుల సత్యనారాయణ, పులికంటి భాస్కర్, నల్ల నరసింహ సహకారంతో వింజమూరు గ్రామంలో శుక్రవారం ఉచిత కంటి వైద్యశిభిరం నిర్వహించారు.ఈ వైద్యశిభిరంలో సుమారుగా 200మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 25మందికి కంటి ఆపరేషన్‌లు చేయాల్సి ఉందని డాక్టర్‌లు తెలుపగా, త్వరలోనే ఉచితంగా కంటి ఆపరేషన్‌లు లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేయిస్తానని లయన్స్‌క్లబ్ సభ్యులు తెలిపారు.ఉచిత కంటివైద్య శిభిరం గ్రామంలో నిర్వహించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నిర్మాణ కమిటీ సీనియర్ నాయకులు పోలె యాదయ్య,నిమ్మ వీరయ్య, నిమ్మ శంకరయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఆరెకంటి మైసయ్య, ఉపాధ్యక్షులు ఇరిగి శేఖర్, నిమ్మ చంద్రయ్య, సంఘం సభ్యులు పోలె చిన్న ,ఆరెకంటి భర్గవ్,ఆరెకంటి దశరథ, పోలె సైదులు,ఏర్పుల మైబయ్యా, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

<u>కేతేపల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త:</u>



కేతేపల్లి మండలం కాసనగోడు గ్రామానికి చెందిన దండుగుల వెంకన్న తండ్రి ఎల్లయ్య అను వ్యక్తి దినచర్యలో భాగంగా తన ఇంటిలోని జేవైర్‌కు బట్టలు ఆరేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి అక్కడికక్కడే మరణించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి వయస్సు 53 సంవత్సరాలు,కులం వడ్డెర, వృత్తి కూలి పని చేసుకునేవాడని తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు వెంటనే మృతున్ని నకిరేకల్ ఏరియా హాస్పిటల్‌కు పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివతేజ్ తెలిపారు.

# ఎర్రజెండా రాజ్యంతోనే పేదల జీవితాల్లో వెలుగులు

### సిపిఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్

**చిట్యాల రూరల్, అక్టోబర్ 04, ప్రభాతవార్త:** రానున్న రోజుల్లో దేశంలో ఎర్రజెండా రాజ్యం వస్తేనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని సిపిఐ (ఎం) జిల్లా కమిటి సభ్యుడు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలంలోని సుంకనపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఆపార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచ దేశాల్లో ఎర్రజెండా రెపరెపలాడుతుందని, ఎర్రజెండా ఎక్కడ అనేవాళ్ళకు శ్రీలంక ప్రజల తీర్పు నిదర్శనం అని అన్నారు. దోపిడి, దౌర్జన్యాలు ఉన్నంతకాలం పేద ప్రజలకు అండగా ఎర్రజెండా విరజిల్లుతుందన్నారు. మండల పార్టీ కార్యదర్శి అరూరి శ్రీను మాట్లాడుతూ మండలంలోని గుండ్రాంపల్లి నుండి సుంకెనపల్లి మీదుగా వెల్లంకి వరకు బిటిరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైన పనులు చేపట్టక ోవడం విచారకరమని, వెంటనే రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను మాజీ సర్పంచ్ కక్కరేణి నర్సింహ ఆవిష్కరించారు. అనంతరం నూతన గ్రామశాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శులుగా పంతంగి నర్సింహచారి,



చిట్టిపోలు జనమేజయలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొసనపు లింగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల నాయకులు కత్తుల లింగ స్వామి, గ్రామ మాజీ సర్పంచ్ కక్కరేణి నర్సింహ, పంతంగి నర్సింహచారి, నాయకులు ఆవుల ముత్యాలు, కత్తుల యాదయ్య, చిట్టిపోలు జనమేజయ, ఆవుల యాదగిరి, మారయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడివో అధ్యక్షతన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశం

*కేతేపల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త:*



వానాకాలం 2024 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశం శుక్రవారం కేతేపల్లి ఎంపిడివో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వానా కాలం 2024 ధాన్యం కొనుగోలుకు సంబంధించి మండల స్థాయి సమావేశం ఎంపిడివో అధ్యక్షతన నిర్వహించటం జరిగినది. ఈ సమావేశంలో ఎంపిడివో ఈ వానాకాలం కేతేపల్లి మండలంలో ఐకెపి, పిఏసిఎస్ డిసిఎంఎస్‌ల ద్వారా 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరుగుతుంది. ఈ కేంద్రాల ద్వారా సుమారు 4లక్షల 40వేల క్వింటాలు దొడ్డు ధాన్యం 50వేల క్వింటాలు సన్న ధాన్యం, గ్రేడ్ ఎ రకానికి క్వింటాలుకు రూ. 2320, ఎంఎస్‌పితో కొనుటకు ఏర్పాట్లు చేయడం జరుగుతున్నది. తెలంగాణ ప్రభుత్వం ఈ వానాకాలం నుండి దొడ్డు ధాన్యంతో పాటుగా సన్నధాన్యం కూడా కొనుగోలు చేయటం జరుగుతున్నది. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వటం జరుగుతున్నది. ఈ సమావేశంలో అందరు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు రాబోయే వారంలో అన్ని ధాన్యం కేంద్రాలు తెరవలసినదిగా ఆదేశించటం జరిగినది. ముఖ్యంగా ప్రతి కేంద్రంలో మౌలిక వసతులు తప్పని సరిగా రైతులకు ఏర్పాటు చేయవలైనదిగా తెలియపరచటం జరిగింది. ధాన్యం కొనుగోలు ఎట్టి పరిస్థితిల్లో నిబంధనలను ఉల్లగించరాదని ఆదేశించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాసరావు, ఎంఈఓ పురుషోత్తం, ఎంపివో నాగలక్ష్మి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగేశ్వర్‌రావు, పిఏసిస్ నర్సయ్య, ఏపిఎం యాదమ్మ, ఏఈఓ నాగరాజు, బాలరాజు, ఇతర ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళనకై నిర్వహిస్తున్న సదస్సును విజయవంతం చేయండి

### ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం

**చిట్యాల రూరల్, అక్టోబర్ 04, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని నాగోల్ శుభం కన్వెన్షన్ హాలులో ఈనెల 5వ తేది శనివారం సాయంత్రం మూసీ ప్రక్షాళన చేద్దాం.. రైతులను కాపాడుకుందాం అనే అంశంపై మూసీ నది పరివాహక ప్రాంత రైతులు, ప్రజల కోసం నిర్వహించనున్న సదస్సుకు ఈ ప్రాంత రైతులు, ప్రజలుఅధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం కోరారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులోని మూసీ కాల్వ ద్వారా ప్రవహిస్తున్న పిలాయిపల్లి కాల్వలో పారుతున్న మురుగునీటిని శుక్రవారం ఆపార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. మూసీ కాల్వ ద్వారా ప్రవహిస్తున్న కాలుష్య కారక నీటిని తొలగించి మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలని దీన్నొక



గ్రోత్ కారిడార్‌గా మార్చాలనే సదుద్దేశంతో ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు రైతులు, ప్రజలంతా సంపూర్ణంగా మద్దతు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యుడు పిశాటి మాధవరెడ్డి, వెలిమినేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, నాయకులు అంతటి నర్సింహ గౌడ్, తెల్సూరి సైదులు, రాచమల్ల జానయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రమ్మ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి నివాళి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 04, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ మాజీ ఉపసర్పంచ్ పొట్లపల్లి చిన్న స్వామిగౌడ్ మాతృ మూర్తి పొట్లపల్లి ఇటీవల మృతి చెందగా ఆగ్రామంలో మృతురాలి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం రాత్రి హాజరై చంద్రమ్మ చిత్ర పటానికి పూలు వేసి అంజలి ఘటించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. ఆయన వెంట గ్రామ మాజీ సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, నాయకులు బత్తుల శ్రీరంగం గౌడ్, ఆవుల జానయ్య యాదవ్, బండారు వెంకన్న గౌడ్, ఏర్పుల కుర్రు సత్తయ్య, పొట్లపల్లి మురళిగౌడ్, బత్తుల నర్సింహ, ఏదుళ్ళ రాంరెడ్డి, ఏర్పుల యాదయ్య, ఆనగంటి మోహన్, తెల్సూరి లింగస్వామి, సాయికిరణ్, రమేష్, శ్యాం, అశోక్ తదితరులు ఉన్నారు.



# గాయత్రీ దేవిగా కనకదుర్గ అమ్మవారి దర్శనం

**చిట్యాల్, అక్టోబర్ 04, ప్రభాతవార్త:** స్థానిక కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శుక్రవారం అమ్మవారు పసుపు రంగు వస్త్రంలో గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పులిహోర, రవ్వకేసరిని నైవేద్యంగా అమ్మవారికి సమర్పించారు. ఆలయ కమిటి చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ పర్యవేక్షణలో అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి గంజి వెంకటేషం, రుద్రారం లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, కౌన్సిలర్ పందిరి గీత, వేలుపల్లి సంధ్య, దేవి, వాస రాధ, పొద్దుటూరి కల్పన, గంజి దేవకమ్మ, ఇమ్మడి కవిత, ఇమ్మడి చంద్రకళ,వనపర్తి శోభ, హరిత, మంజుల, పోలా సరోజ, రాపోలు పుష్పలత, నామని అనురాధ, నామని సరిత, సహాయ అర్చకులు గోవింద్, శుభమ్ మిశ్రాలు పాల్గొన్నారు.






# తాత్కాలికంగా రైల్వే క్రాసింగ్ మూసివేత

*చిట్యాల, అక్టోబర్ 04, ప్రభాతవార్త:*

చిట్యాల నుండి ఉరుమడ్ల, నేరడ గ్రామాలకు వెళ్ళే దారిలోని చిట్యాల పట్టణ శివారులోని రైల్వే క్రాసింగ్ రోడ్డును ఈనెల 05 తేది నుండి 07వ తేది సాయంత్రం ఐదు గంటల వరకు మూసి వేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిట్యాల రామన్నపేట మధ్యలో రైల్వే ట్రాక్ మరమ్మత్తులను చేపట్టనుండటంతో రైల్వే క్రాసింగ్‌ను మూడు రోజుల పాటు మూసి వేస్తున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాల ద్వారా చిట్యాల నుండి ఉరుమడ్ల, నేరడ, తాళ్ళవెల్లెంల, ఎలికట్టె గ్రామాల ప్రజలు వెళ్ళాలని అధికారులు సూచించారు.

# కుల రహిత సమాజం కోసం యువత నడుం బిగించాలి

*చిట్యాల, అక్టోబర్ 04, ప్రభాతవార్త:*



కుల రహిత సమాజం కోసం యువత నడుం బిగించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటెపాక క్రిష్ణ అన్నారు. శుక్రవారం కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ సంఘం జెండాను ఆయన ఆవిష్కరించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఏడు ఏండ్లు గడిచినా సమాజంలో కుల వివక్ష రూపాలు ఉండటం దురదృష్టం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యుడు బొడ్డు బాబురావు, సిఐటియు జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, బోడ శ్రీను, అవిరెండి ప్రశాంత్, ఐతరాజు యాదయ్య, జిట్ట యల్లేష్, లడే రాములు, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్ దంపతులకు ఘన నివాళ్ళు



**రామన్నపేట, అక్టోబరు4 ప్రభాతవార్త** ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్తు మాజీ చైర్‌పర్సన్ వేమవరపు ప్రసన్నారత్నాకర్‌బాబూరావుల 21వ వర్ధంతి వేడుకలను శుక్రవారం మండలంలోని జనంపల్లి గ్రామంలో వారి కుమారుడు స్దానిక తాజా మాజీ ఎం.పి.టి.సి వేమవరపు సుధీర్‌బాబు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లా డారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకే కాకుండా రామన్నపేట మండలంలో వారు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం పార్టీలకతీతంగా కలసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సంగిషెట్టి సుదర్శన్, పోషబోయిన మల్లేశం, రేఖ యాదయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ నక్కా యాదయ్య, నాయకులు బండా రంగారెడ్డి, చల్లమల్లా లింగారెడ్డి, పబ్బు వెంకటేశం, అక్కెనపల్లి ప్రవీణ కుమార్, మాజీ ఉపసర్పంచి నడిగొటి సైదులు, జిల్లా మోహన్‌బాబు, నక్కా నరెందర్, వంగాల యాదయ్య, వంగాల ఉపెందర్, రేఖ సైదులు, నవీన్, నల్ల సైదులు, కన్నెబోయిన సైదులు, భైరు హరికృష్ణ, ఆగు శ్రీశైలం, వంగాల శంకర్, సంగిశెట్టి వెంకటేశంలు పాల్గొన్నారు.

# గాయత్రిదేవిగా దర్శనమిచ్చిన

## - విజయదుర్గ ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు

*నేరేడుచర్ల అక్టోబర్ 4 ప్రభాతవార్త*





దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నేరేడుచర్ల పట్టణంలో ఘనంగా జరుగుతున్నాయి. 2వరోజు శుక్రవారం పంచముఖాలతో గాయత్రిదేవిగా అలంకరించారు. శ్రీవిజయదుర్గ ఆలయంలోని మూల విరాట్ అమ్మవారితో పాటు ఉత్సవ విగ్రహానికి అలాగే పట్టణంలోని శివాలయం, నర్స య్యగూడెం, ఆటోనగర్‌లలో నెలకొల్పిన అమ్మవారి ఉత్సవ వి గ్రహాలను గాయత్రిదేవిగా అలంకరించారు. గాయత్రిదేవి రూపంలోని అమ్మవారిని దర్శించుకొని భక్తులు తన్మయత్వం పొందారు. శ్రీవిజయదుర్గఆలయంలో మహిళ భక్తులచే ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసాచార్యులు సామూహిక కుంకుమార్చనలు జరిపించారు. శివాలయంలో వేద పండితులు ఉగ్రదండిశివ ప్రసాదశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరి కనిపించారు. ఆయా ఆలయ కమిటీలు భక్తులకు కావలసినఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ప్రకృతి అందించిన వనరులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## - కెవికె శాస్త్రవేత్త కిరణ్

*గరిడేపల్లి,అక్టోబర్ 4 ప్రభాతవార్త*




ప్రకృతి అందించిన వనరులతో సేద్యం చేస్తే రైతులకు ఎంతో లాభం ఉంటుందని గడ్డిపల్లి కెవికె శాస్త్రవేత్త ఏ.కిరణ్ తెలిపారు. మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై ఐదురోజుల వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులు వ్యవసాయంలో ప్రకృతి అందించిన వనరులకు దూరమవుతు కృత్రిమ వనరులపై ఆధారపడుతుండటం పెరుగుతుందన్నారు. రైతులు ప్రకృతి అందిస్తున్న వనరులపై దృష్టి పెట్టి వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా మంచి దిగుబడులు సాధించటమే కాకుండ నాణ్యమైన ఉత్పత్తులను పొందవచ్చని తెలిపారు. నేలను ఎల్లప్పుడు పంటలతో కప్పి ఉంచడం, పంట వైవిధ్యం, వ్యవసాయంలో పశువులను అనుసంధానం చేయడం, భూసారం పెరిగేందుకు జనుము, జీలుగ,పచ్చిరొట్ట ఎరువులు,జీవన ఎరువులు వినియోగించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చున్నారు. ఇవేకాకుండ నారును ముంచే పద్దతులు, భూమిలో వేసే పద్దతులు ద్రవరూప జీవామృతం తయారీ,వేస్టు డీకంపోజర్ తయారీ విధానం వాటిని వాడకంపై ఆయన శిక్షణ పొందుతున్న రైతులకు వివరించారు. గ్రామాల్లో రోజురోజుకు పశువులు తగ్గిపోతున్నాయని, యంత్రాల వినియోగం పెరుగుతుందని, ఆధునిక పద్ధతులలో యంత్రాలను వినియోగించినప్పటికి వ్యవసాయంలో పశువుల అనుసంధానం ఎంతో ప్రాధాన్యమైనదన్నారు. అటువంటి పశువుల వినియోగం వ్యవసాయం సాగులో పెంచాలని సూచించారు. ఉద్యానవన శాస్త్రవేత్త సిఎచ్ నరేష్ మాట్లాడుతు ప్రకృతి పద్దతులలో పెరటి తోటలు, కూరగాయలు, పండ్లు పెంపకంపై వివరించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అధికారుల పక్షపాతాన్ని తీవ్రంగా ఖండించున్నాము

## -అఖిలపక్ష కమిటీ

*ఆలేరు ప్రభాతవార్త:*



రైళ్ల రద్దు విషయంలో రైల్వే అధికారుల పక్షపాతాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణంలో రైల్వే మాస్టర్ వికాస్ కుమార్ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట ్లాడుతూ.. గత నెల 23వ తేదీ నుండి సికింద్రాబాద్ విజయవాడ సెక్షన్‌ల మధ్య రైల్వే అభివృద్ధి పనులు జరుగుతున్న సందర్భంగా ఐదు రైళ్ళను రద్దు చేయడం జరిగిందని, ఇందులో ఒకటి కాకతీయ ఎక్స్ప్రెస్, 2 గోల్కొండ ఎక్స్ప్రెస్ 3, భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ నాలుగు, సిర్పూర్ కాగజ్నగర్ ఎక్స్ప్రెస్ షప్పుల్ రైళ్ళను రద్దు చేయడం సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ముఖ్యంగా దరసరా దీపావతి పండుగలు ఉన్న సందర్భంగా సామాన్య ప్రజలు ప్రయాణించడానికి ఎలాంటి రైలు సౌకర్యం లేకుండా రైల్వే అధికారులు అదేవిధంగా సికింద్రాబాద్, విజయవాడ సెక్షన్‌లో సంపన్న వర్గాల ప్రజలు ఉపయోగించే శాతవాహన ఎక్స్ప్రెస్ రైళ్ళను రద్దు చేయడం రైల్వే అధికారుల పక్షపాత నిర్ణయం రైల్వే అధికారుల నిర్ణయం చాలా దారుణమైన విషయం ఈ విషయాన్ని మా అఖిలపక్ష కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నానని, వెంటనే రైల్వే అధికారులు స్పందంచి సామాన్య ప్రజలు ఉపయోగించే రద్దు చేసిన రైళ్లను ఒకటి గోల్కొండ ఎక్స్ప్రెస్, 2 భాగ్యనగర్ ఎక్స్పెస్, 3 కాకతీయ ఎక్స్ప్రెస్, నాలుగు సిర్పూర్ కాగజ్నగర్ ఎక్స్ప్రెస్, ఐదు పుష్పుల్ రైళ్లను వెంటనే పున: ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపునూరి వీరేశం, కో కన్వీనర్ రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, ఎండి.సలీం, నంద గంగేష్, వడ్డమాను నరేందర్, బాంబే రవి, పంగ రవి, మోడిగాడి అశోక్, రచ్చ రామ్ నరసయ్య, బేతి కృష్ణ, హరి, సముద్రాల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# 2025 నాటికి క్షయవాది నిర్మూలనదిశగా చర్యలు

*పెన్‌పహాడ్,4అక్టోబర్,ప్రభాతవార్త:*



క్షయవ్యాధి నివారణ చర్యల్లో భాగంగా యాక్టీవ్ కేస్ ఫైండింగ్ క్యాంపు శుక్రవారం మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో హెచ్ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాపకింద నీరులా వ్యాపిస్తున్న క్షయవ్యాధిని 2025నాటికి నిర్మూలన చేయాలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.గ్రామంలో 14మంది క్షయ అనుమానితుల నుండి శాంపిల్స్ సేకరించడం జరి గిం దని ,వాటి ఫ లిత ాలు రెండు రోజు ల్లో వస్తాయని అన ్నా ం ం. ఫలితాల్లో ఎవ రికైనా పాజిటీవ్ వసేనత బాధితులకు మందులు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి.చంద్రశేఖర్ రాజు, ఎల్‌టి ఎల్ రాజు,ఎఎన్ఎంలు ఇందిర, సునీత, ఆశాలు నాగలక్ష్మి,రాధ,లూర్థమ్మ,గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ దరఖాస్తులకు ఈనెల 31వరకు పొడిగింపు

*నేరేడుచర్ల అక్టోబర్ 4 ప్రభాతవార్త*

ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్లు పొందేందుకు ఈనెల 31 వరకు గడువు పొడిగించినట్లు ఓపెన్ స్కూల్ నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్, సహాయకోఆర్డినేటర్లు బట్టు మధు, నాగండ్ల నర్సింహారావులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో మానివేసిన వారు, 10వ తరగతి, ఇంటర్ కోర్సులు పూర్తి చేసేందుకు ఆసక్తి కలిగిన అభ్యర్ధులకు చక్కని అవకాశమని తెలిపారు. 10వ తరగతి అడ్మిషన్ల కోసం వారు చదివిన రికార్డ్ షీట్ లేక టిసి, ఆధార్‌కార్డు, కులధృవీకరణ పత్రం, ఫోటో, ఇంటర్ అడ్మిషన్ల కోసం 10వ తరగతి పాస్ మెమో, టిసి, కుల ధృవీకరణపత్రం, ఆధార్ కార్డు, ఫోటోతో అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. ఇంటర్ కోర్సు ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గానీ, లేదా ఫోన్ః 9849707965, 9866974317 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవాలని వివరించారు.

# కన్నుల పండువగా ముద్దపప్పు బతుకమ్మ ఉత్సవ సంబరాలు

*మేళ్లచెరువు అక్టోబర్ 4 ప్రభాతవార్త*

మండలకేం ద్రమైన మేళ్లచెరువులో, అన్ని గ్రామాల్లో శుక్రవారం ముద్దపప్పు బుతుకమ్మ ఉత్సవ సంబరాలు కన్నుల పండువగా జరిగాయి. బతుకమ్మ తల్లికి ముద్ద పప్పు, పాలు, బెల్లంతో చేసిన ప్రసాదములను ఆరగింపు చేసి మహిళలందరికీ పంపిణీ చేశారు. తదుపరి స్థానిక చెరువుల్లో శాస్రోక్తంగా భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార య్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# అటో డ్రైవర్లు ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## -మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, అక్టోబర్ 4 ప్రభాతవార్త*



అటో డ్రైవర్లు ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మిరా ్యలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు అన్నారు. స్థానిక అర్టీసి బస్టాండ్‌లోని గ్యారేజ్‌లో సుమారు 300 మంది అటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన సమావేశాన్ని నిర్వహించి అనంతరం అవగాహన కల్పి ంచ ారు..ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ అటో డ్రైవర్లు పట్టణంలో ప్ర జలకు ఎలాంటి అంతరాయ కలిగిస్తే కఠిన చర్యలు తీసుకు ంటామన్నారు. ప్రతి అటోకు తప్పని సరిగా ఇన్సూరెన్స్‌లు, రిజిస్ట్రేషన్ పత్రాలు, లైసెన్స్‌లు కలిగియుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు కోట కరుణాకర్, నాగ ార్జున, ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్, ఎస్ఐ రాంబాబు, ఎఎస్ఐ జాఫర్, హెడ్‌కానిస్టేబుళ్లు నజీర్, మాన్‌సింగ్‌నాయక్, కానిస్టేబుళ్లు క్రాంతి,సత్యనారాయణ, బి.రాజుయాదవ్, సుధీర్, హోంగార్డ్ కోడిరెక్క కిరణ్‌కుమార్, సాయిరెడ్డి, రాజు, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

*తిరుమలగిరి 04 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలం జలాల్‌పురం గ్రామానికి చెందిన వేముల జలందర్ మంజూరైన సిఎం సహాయనిధి రూ.23500 చెక్కును అతని తండ్రి శ్రీశైలంకు ఎమ్మెల్యే మందుల సామెల్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మిలాల్, కందుకూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.






# రాష్ట్ర ప్రగతికి అడ్డుపడే రాజకీయాలు ప్రజలకు నష్టం చేస్తాయి

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** మూసీని ప్రక్షాళన చేస్తామని జెకా నుంచి వెయ్యి కోట్ల రుణం తీసుకున్న బిఆర్ఎస్ నాయకులు. అధికారం పోగానే మూసీ ప్రక్షాళన వద్దని గగ్గోలు పెడుతున్నారని ఆరోపించారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. మూసీ పరివాహక ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుంటే రాజకీయాలు తగదని ఆయన ప్రతిపక్షాలకు సూచించారు. శుక్రవారం అసోచాం ఆధ్వర్యంలో హెచ్ఐసిసి నోవాటెల్‌లో జరిగిన అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2024కు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రతిపక్ష పార్టీల ద్వంద్వ విధానాలపై మండిపడ్డారు. స్థిరమైన మౌలిక వసతుల నిర్మాణం, రాష్ట్ర సుస్థిరాభివృద్ధి కోసం ప్రగతిశీల నిర్ణయాలు తీసుకుంటున్నామని గత పదేండ్ల తెలంగాణ విధ్వంసాన్ని సరిదిద్దేందుకు అహర్నిషలు శ్రమిస్తూ సమ్మిళిత, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల వైపు సాగుతున్నామని చెప్పారు. హైదరాబాద్ దశా–దిశ మార్చేందుకు మా ప్రభుత్వం కంకణం కట్టుకుందని చెప్పిన మంత్రి. అందులో భాగంగానే రోడ్లు, ఆర్ఓబిలు, ఆర్‌టియుబిలు, కొత్త లింక్ రోడ్లు నిర్మించడం వంటి కీలకమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని చెప్పారు. అంతేకాకుండా అర్బన్ ఏరియాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ సవాల్‌తో కూడుకున్నదని చెప్పిన మంత్రి. అందుకోసం ఎస్‌టిపిఎస్ నిర్మించి మెరుగైన మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. దేశంలో పరిమితమైన ప్రాంతంలో అపరిమితమైన ఫ్లోర్ స్పేస్ అందించే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని చెప్పిన మంత్రి అందుకు అనుగుణంగా అగ్ని మాపక వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ, మౌలిక వసతులు, సౌకర్యాల కల్పన వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మా మంత్రుల బృందమంతా కలిసి మౌలిక సదుపాయాల కల్పనకు వేగవంతం చేసేందుకు స్పీడ్ (స్మార్ట్, ప్రోయాక్టివ్, ఎఫీషియంట్, ఎఫెక్టివ్ డెలివరీ) వంటి ప్రణాళికలతో 19 ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసేందుకు ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం మా ప్రభుత్వం ఇప్పటికే బడ్జెట్‌లో రూ.10,000 కోట్లు కేటాయించడమే కాకుండా ప్రపంచంలో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా మార్చడానికి అనేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజలు మరియు వివిధ సంస్థల భాగస్వామ్యంతో సమిష్టిగా శ్రమించి తెలంగాణను ప్రగతిపథంలో నడిపిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అమెరికన్ కాన్సుల్ జనరల్ (ఛీఫ్ పొలిటికల్, ఎకానమిక్ సెక్షన్) హైదరాబాద్ ఫ్రాంక్ పి టల్లూటో, ఫోనిక్స్ గ్రూప్ చైర్మెన్ సురేష్, అలార్డ్ యూనివర్సిటీ విసి డాక్టర్ పూనమ్ కశ్యప్, రాంబాబు బూరుగు, అసోచాం రాష్ట్ర ప్రతినిధి దినేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మాల ప్రజా సంఘాల జేఏసీ జిల్లా కన్వీనర్‌గా లకుమాల మధుబాబు

*నల్లగొండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*



మాల ప్రజా సంఘాల జేఏసీ నల్లగొండ జిల్లా చైర్మన్‌గా నల్లగొండ పట్టణానికి చెందిన లకుమాల మధుబాబును మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జాతీయ మాల మహానాడు అధ్యక్షులు గండమల్ల చెన్నయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి రవి నియమించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘం జిల్లా కార్యాలయంలో మాల ప్రజా సంఘాల జేఏసీ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. జిల్లా కనీ ్వనర్‌గా లకుమాల మధుబాబు, కో కన్వీనర్లుగా చింతపల్లి బాలకృష్ణ, అంగరాజు స్వర్ణలత, నామ చక్రవర్తితో పాటు పలువురిని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా సంఘంతో పాటు మాల కుల బంధువుల సమస్యల పరిష్కారం కోసం గత కొన్నేళ్ళుగా పనిచేసిన అనుభవంతో మాల ప్రజా సంఘాలన్నింటిని కలుపుకొని వారి సలహాలు సూచనలు తీసుకుంటూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో అందరిని భాగస్వామ్యం చేస్తామని అందుకు అన్ని సంఘాల సహకారం అందించాలని కోరారు. సమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్‌లు బేర బాలకిషన్, బూర్గుల వెంకటేశ్వర్లు, మేక వెంకన్న, గోపోజు రమేష్ బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొప్పని నగేష్, సప్పిడి సావిత్రి, యనమల్ల అనిల్, జిల్లా నాయకులు రొయ్య కిరణ్, దిండి ప్రసాద్, ముడుసు బిక్షం, రామాజనేయులు, నాగటి సృజన్, జోసఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్య క్షులు లలిత, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి దామల్ల విజయ తదితరులు ఉన్నారు.

## వరిలో డ్రంసీడర్ పద్దతులపై సర్వే

### ..కెవికె శాస్త్రవేత్తలు

*పెన్‌పహాడ్,4అక్టోబర్,ప్రభాతవార్త:*




వరిసాగులో డ్రం సీడర్  వెదజల్లే పద్ధతులతో అధిక దిగుబడులు పొందవచ్చని కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డి.నరేష్,ఎ.కిరణ్‌లు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ధూపహాడ్,లింగాల గ్రామాలలో ఐసిఎఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ,రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో ఎస్‌బిఐ సిఎస్ఆర్ ఫండ్ సహకారంతో నేరుగా విత్తే పద్ధతి , వరి సాగు చేసే రైతులకు బెంచ్‌మార్క్ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో భాగంగా రైతుల నుండి డ్రంసీడర్,సాగు చేసే నేల రకాలు,విత్తన రకాలు , ఎంతమోతాదులో ఎరువులు వాడారు, చీడపీడల సమస్య,నీటి ,కలుపు యాజమాన్య పద్ధతులను శాస్త్రవేత్తలు రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డి.నరేష్,ఎ.కిరణ్,క్షేత్రసహాయకులు జి.సంతోష్, టి.శ్రీకాంత్,కె.అజయ్,రైతులు దొంగరి అరవింద్, ఎం.శంకర్,వీరయ్య, బిట్టు వెంకన్న, గుండు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కొలిచే పండుగ బతుకమ్మ



*చిట్యాల రూరల్, అక్టోబర్ 04, ప్రభాతవార్త:*

ప్రకృతిని, పువ్వులను దేవతలుగా కొలుస్తూ అంగరంగ వైభవంగా నిర్వహించుకునే పూల పండుగే బతుకమ్మ అని వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నర్సింహ అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు బతుకమ్మ వేడుకలు శుక్రవారం భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పువ్వులతో అందంగా అలంకరించి పేర్చిన బతుకమ్మలను ఆవరణలో పెట్టి వాటి చుట్టూ తిరుగుతూ పాటలకు అనుగుణంగా పాదం కలిపి ఆడారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్యామల, ఫార్మాసిస్ట్ విజయలక్ష్మి, స్టాఫ్ నర్స్ ప్రసన్న కుమారి, ల్యాబ్ టిక్నిషియన్ పద్మావతి, హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్, విక్రమాదిత్య ఏఎన్ఎం పార్వతీ, సరస్వతి, నాగమణి, అండాలు, శాంతమ్మ, హేమలత, మల్లీశ్వరి, అన్ని గ్రామాల ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లగొండలో... బట్టల మాఫియా

### – అత్యాశకు వెళ్తే మధ్య తరగతి ప్రజలకు నిరాశే

**ప్రభాతవార్త - నల్లగొండ :** నల్లగొండ జిల్లా కేంద్రంలో దసరా పర్వదినం సందర్భంగా బంపర్ ఆఫర్ అంటూ కేవలం రూ.1000 నుంచి రూ.500లకే నాలుగు షర్ట్సు అంటూ ప్యాకింగ్ చేసి ప్రజలను మోసం చేస్తున్నారు. మధ్యతరగతి కుటుంబీకులు దసరా సందర్భంగా తక్కువ ధరలకే వస్తున్నాయని బంపర్ ఆఫర్ల దస్తులను తీసుకొని ఇంటికి వెళ్లి ఓపెన్ చేసి చూస్తే అన్ని పాత బట్టలు చినిగిపోయి ఉంటున్నాయి. అతి తక్కువ ధరలకే వస్తున్నాయని అత్యాశకు వెళ్తే మధ్యతరగతి ప్రజలకు నిరాశే మిగులుతుంది. ఎటువంటి పర్మిషన్లు లేకుండా ఫుట్‌పాత్‌లపై దసరా బ్రాండెడ్ కంపెనీ ఆఫర్‌లంటూ వెయికి నాలుగు షర్ట్సు అని నమ్మ పలికి మాఫియాలు పాతవి అంటగడుతున్నారు. దసరా బంఫర్ ఆపర్ల జోలికి వెళ్లకూడదని పలుమార్లు పోలీసులు హెచ్చరిస్తున్న మధ్యతరగతి ప్రజలు మోస పోతున్నారు. ఇప్పటికైనా  ఉన్నతాధికారులు ఈ మాఫియా గాళ్లపై ప్రత్యేక దృష్టి చూపి మధ్యతరగతి కుటుంబాలు జేబులు గుల్ల కాకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## రెగ్యులర్ ఎఈలేక రైతుల అవస్థలు

### పట్టించుకోని అధికారులు

### కార్యాలయం చుట్టూ తిరుగుతున్న రైతులు



**డిండి,అక్టోబర్ 4,ప్రభాతవార్త** డిండి మండలకేంద్రంలోని వ్యవసాయశాఖాధి కారి కార్యాలయంలో రెగ్యులర్ ఎఈ లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం ఈ కార్యాలయానికి ఎంతో మంది రైతులు తమ సమస్యలను చెప్పుకునేందుకు మండల వ్యవసాయాధికారి కార్యాలయానికి వస్తుంటారు. దీంతో అక్కడకు వచ్చిన రైతులకు తీవ్ర నిరాశ ఎదురవుతోంది. ఎప్పుడు ఇక్కడ ఇన్‌చార్జి వ్యవసాయాధికారికే బాధ్యతలు అప్పగించడంతో ఆయన ప్రయాణం రెండు పడవలమీద మాదిరిగా తయారైంది. దీంతో ఎండనకు, వానకన వచ్చిన రైతులకు ఇక్కడ సమాధానాలు చెప్పేవారే కరువయ్యారని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. కాగా శుక్రవారం మండలకేంద్రంలోని రైతు వేదిక వద్దకు దాదాపు పదిమంది వరకు రైతులు ఉదయం పదిగంటలకే వచ్చారు. ఆ రైతులు దాదాపు 12.30గంటల వరకు వేచివున్న ఎఈకానీ, ఎఈఓకాని రాలేదని, తాము ఫోన్ చేస్తే మాత్రం ఇక వస్తున్నాము..అక వస్తున్నాము.. పది నిమిషాల్లో అంటూ కాలయాపన చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స ్పందించి మారుమూల మండలమైన డిండికి పూర్తిస్థాయిలో వ్యవసాయాధికారిని నియమించాలని డిమాండ్ చేస్తున్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### -కళ్యాణలక్ష్మి పేదలకు వరం: ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, అక్టోబర్ 4 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరంలాంటిదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు కార్యాలయం లో శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గవ్యాప్తంగా 207 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబు, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి, గుండు నరేందర్, జంగిలి లింగయ్యయాదవ్, నాగరాజు, శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఇజ్రాయిల్, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, చెరుకూరి కోటేశ్వర్‌రావు(కోటి) తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## తెలంగాణ మహిళల అత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ

### -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత

*మిర్యాలగూడ, అక్టోబర్ 4 ప్రభాతవార్త*



తెలంగాణ మహిళల అత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ అని మిర్యాలగూడ సిడిపిఓ అర్.మమత అన్నారు.శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని సుందర్‌నగర్‌లో అంగన్‌వాడీ కేంద్రాల అధ్వర్యంలో బతుకమ్మ అటపాట సంబరాలు నిర్వహించారు. అనంతరం అమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అన్నారు.తెలంగాణఅడబిడ్డలు భక్తి శ్రద్ధలతో సంబరంగా జరుపుకునే పండుగ బతుకమ్మన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రకళ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నజీమా బేగం, రాధిక, సుశీల, లీలాకుమారి, పద్మ, హేమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, పద్మ, సరిత, ఝాన్సీ, రమాదేవి, నాగమ్మ, స్వరూప, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

*వేములపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త*



వేములపల్లి మండలం రావులపెంటలో శ్రీ కనకదుర్గ అసోసియేషన్ అధ్వర్యంలో శుక్రవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. రెండో రోజు గాయత్రిదేవి అవతారంలో అమ్మవారి దర్శన మిచ్చారు. భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. రైతులు పాడిపంటలతో విలసిల్లాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం కమిటి సభ్యులు గత మూడేళ్లుగా కనకదుర్గ అసోసియేషన్ అధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి దేవి అలంకారంలో అమ్మవారు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి అనుబంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ప్రాతఃకాల పూజ దేవి చతుషష్టి ఉపచార పూజ షమస్రనామార్చనలు నీరాజన మంత్రపుష్పములు సమర్పించి అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## మహాన్య రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట పట్టణంలో సబ్ రిజిస్ట్రేషన్ సమీపంలో మహాన్య రియల్ ఎస్టేట్ ఆఫీస్‌ను ప్రారంభించిన దేవరుప్పుల నరేందర్ ముఖ్యఅతిధి కర్రే వెంకటయ్య రిబ్బన్ కట్ చేసి ఆఫీస్‌ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో, యాదగిరిగుట్ట సమీపంలో భూములు, ప్లాట్లు, అమ్మబడును, ఒనబడును తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి బిక్షపతి, కారే నాగరాజు, మధు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## మిర్యాలగూడలో క్యాన్సర్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

*మిర్యాలగూడ, అక్టోబర్ 4 ప్రభాతవార్త*




మిర్యాలగూడ క్యాన్సర్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికివినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాటల్లాడుతూ మిర్యాలగూడ పరిధిలో పలు సిమెంట్ పరిశ్రమలు, క్రోమైట్ వ్యర్థాలతో ప్రజలుక్యాన్సర్ బారిన పడుతున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరుగుతుందని అవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోనిప్రభుత్వ భూములలో హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా మంత్రులు, నల్లగొండ ఎంపి రఘువీర్‌రెడ్డి,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)లకు వినతిపత్రాలను అందజేసినట్లు తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

*వేములపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త*



వేములపల్లి మండలం అమనగల్లు గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన అందురాలు మెరుగు పున్నమ్మకుమాజీ దేవాలయ కమిటి చైర్మన్ ఎల్గపల్లి వెంకటేశ్వర్లు రూ.8వేల అర్థిక సహాయంతో పాటు 50కిలోల బియ్యాన్ని శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలో ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బచ్చు వెంకన్న, తక్కెళ్లపల్లి శ్యామ్‌కుమార్, ప్రశాంత్‌కుమార్, మెరుగు ప్రమోద్‌కుమార్, బంటు రాము, ముత్తయ్య, రవీందర్, సురేష్, సంధ్య, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరీషుని సేవలో నిర్మాత, నటుడు దగ్గుపాటి సురేష్‌బాబు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

త్వరలో హిందీ, తెలుగు, తమిళం భాషలలో తన చిత్రాలు విడుదల కానున్నాయని నిర్మాత, నటుడు దగ్గుపాటి సురేష్ బాబు తెలిపారు. శుక్రవారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని అయ్యప్ప గురు స్వామి మాల ధారణలో తోటి మిత్రులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి సురేష్ బాబు మాట్లాడుతూ.. సోమవారం శ్రీ స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.



## మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేత

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ వాస్తం రూ.500లకే గ్యాస్ సిలిండర్ మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పసుల సత్యనారాయణ యాదవ్, రేషన్ డీలర్ కందుకూరి అమర్నాథ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పల్లె పహాడ్‌లో ఘనంగా దుర్గామాత పూజలు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి రోజు ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి రోజున శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అవమ్మవారిని లేత గులాబీ వస్త్రంతో అలంకరించారు. నైవేద్యంగా పరమాన్నాన్ని సమర్పించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో అమ్మవారి పూజలో పాల్గొన్నారు.

# నిరుపయోగంగా బస్టాండ్ మరుగుదొడ్లు

## .ఇబ్బందిపడుతున్న మహిళా ప్రయాణికులు
## ..పట్టించుకోని అధికారులు

మోతె,4అక్టోబర్,(ప్రభాతవార్త):

వేల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన బస్టాండ్ ప్రాంగణంలోని మరుగుదొడ్లు ప్రజల అవసరాలకు ఉపయోగపడకుండా నిరుపయోగంగా మారాయి.మోతె మండల కేంద్రంలోని బస్టాండ్‌లో మరుగుదొడ్లకు అధికారులు నీటి సదుపాయం కల్పించకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రతి రోజు బస్టాండ్‌నుంచి సూర్యా పేట, ఖమ్మంకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. బస్టాండ్ నిర్వహణ లేక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని , రాత్రి సమయాల్లో



విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో సెల్ ఫోన్ లైటింగ్ వేసుకొని బస్సు కోసం వేచి ఉంటున్నామని ప్రయాణికులు తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్‌లో మౌలిక వసతులు కల్పించాలని వారు కోరుతున్నారు.



# ప్రభుత్వం మారినా అభివృద్ధికి నోచుకోని యాదగిరిగుట్ట

## -బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):

రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా భక్తుల పూజలు అందుకుంటున్న యాదగిరిగుట్టలో కొండపైన మాత్రమే అభివృద్ధి ఆగిపోయిందని, పట్టణంలో కనీసం రోడ్లు కూడా సరిగా లేవని బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన యాదగిరిగుట్ట మండలం మైలారుగూడెంలో బీజేపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డితో కలిసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట పట్టణంలోని రోడ్లన్నీ గుంతలమయంగా మారాయని, యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిలో భాగంగా ఇండ్లు, భూములు కోల్పోయిన వారికి కొండరికి ఇప్పటికీ పరిహారం అందలేదని, కొండ కింద భక్తుల కోసం అనేక అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని అన్నారు. ఈ విషయాలన్నింటిపై ముఖ్యమంత్రికి లేఖ రాయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా



అధ్యక్షులు పాశం భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, బీజేపీ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యం, చంద్రమౌళి, ప్రభాకర్, భోనగిరి శ్యామ్, నరేష్, రాజిరెడ్డి, లెంకలపల్లి శ్రీను, సురేష్, నవీన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రేసు రాములుగౌడ్ మృతి

నూతనకల్,4అక్టోబర్,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు రాములుగౌడ్ శుక్రవారం కారు ప్రమాదంలో మరణ ించారు.ఆయన ప్రాయాణిస్తున్న కారు అర్వపల్లి మండలంలో అడివె వ ముల గ్రామం వద్దగల మోరీని ఢీ కొట్టడంతో రాములు గౌడ్ అక్కడికక్క డే మృతి చెందారు. మృతుడు రా ములు గౌడ్ ఇటు కాంగ్రెస్ పార్టీ లోన గా,అటు రియల్‌ఎస్టేట్ వ్యాపారంలో,గౌడ సంఘంలోనూ అందరికీ సుపరిచితుడు.కాగా కష్టపడి పని చేస్తూ సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు గడించిన రాములు గౌడ్ ఒక్కసారిగా అకాల మృతి చెందడంతో కుటుంబ సభ్యులు , ప్రజా ప్రతినిధులు తన తోటి రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ,తన గ్రామ ప్రజలు దిగ్భ్రాంతికి లోనయ్యారు.అనంతరం రాములు పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

# నేడు జరిగే రైతుల సమావేశాన్ని విజయవంతం చేయడండి

నూతనకల్,4అక్టోబర్,(ప్రభాతవార్త):



“మూసి నది ప్రక్షాళన గురించి చర్చిద్దాం...సహకరిద్దాం ప్రతి పక్షాల కుట్రలను తిప్పి కొడదాం ...రైతులను కాపాడుకుందాం” అనే నినాదంతో నేడు హైద్రాబాద్‌లోని నాగోల్‌లోని శుభం గార్డెన్స్‌ల ోసాయంత్రం 4 గంటలకు జరిగే మూసి నది పరి వాహక ప్రాంత రైతుల విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి కోరారు.శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఒకప్పుడు ఉమ్మడి నల్లగొండ జిల్లా అంటేనే అత్యధిక ఫ్లోరైడ్ శాతం గల జిల్లాలని, ఎక్కడ చూసినా ఫ్లోరోసిస్ వ్యాధితో బాధపడుతున్న ప్రజలే కనపడేవారని ,అలాంటి సమస్యను నివారించుకోగలిగిన మనం నేడు మానవ తప్పిదాల వల్ల కాలుష్యం అయిన మూసీ నదిని శుద్ధి చేసుకోవడం తలుచుకుంటే అయ్యేపని కాబట్టి నేడు జరిగే సమావేశానికి రైతులు అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి మద్దతు పలకాలని అన్నారు.ఈ సమావేశంలో భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మూసినది పరివాహక ప్రాంత రైతుల సమావేశాన్ని విజయవంతం చేయాలి

## -ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):



శనివారం సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ నాగోల్‌లోని శుభం గార్డెన్స్ లో జరగబోయే మూసినది పరివాహక ప్రాంత రైతుల సమావేశానికి పెద్ద ఎత్తున తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి సమక్షంలో జరగనున్న ఈ మూసి ప్రక్షాళన గురించి చర్చించి ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్టేందుకు రైతులంత ఏకమై ఈ సమావేశంలో పాల్గొనాలని కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ పాల సంఘం చైర్మన్ బండారి నరసింహులు మరణించడంతో వారి మాజీ సర్పంచ్ సోమోల వెంకటేశం రూ.వేల ఆర్థిక సహాయం, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారి యాదగిరి, కోట జహంగీర్, పాముల రాజు గౌడ్, మడిగే వెంకటస్వామి, బొల్లారం జగదీష్, కోట జాన్సన్, సోమోల బీరయ్య, ఎడవల్లి జహంగీర్, జూపల్లి గణేష్, బండారి చంద్రమౌళి పాల్గొన్నారు.

**-మృతుని కుటుంబానికి బియ్యాన్ని అందజేసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు**

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ పాల సంఘం చైర్మన్ బండారి నరసింహులు మరణించడంతో వారి కుటుంబానికి తుర్కపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొర్రెడ్డి జ్యోతి అయోధ్య రెడ్డి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోట సురేష్, బండారి యాదగిరి, తలారి అశోక్, గడ్డమీది యాదగిరి, బండారి శీను, మడిగే వెంకటస్వామి, ఆకుల సతీష్ కుమార్, బోయిని కైలాసం, బండారి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సమీక్ష

రాజాపేట (ప్రభాతవార్త):

యాదాద్రి భువనగిరి అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేష్ ఉపాధి హామీ పనుల నిర్వహణ, నర్సరీ నిర్వహణ సోషల్ ఆడిట్ విషయాలపై శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీఓ కిషన్, ఈసీ కరుణాకర్ హాజరయ్యారు.



# చిన్న మేడారంకు లైట్లు అందజేసిన జాల మాజీ ఉపసర్పంచి నర్సింలు

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండలం చిన్న మేడారంకు జాల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచి గంధమల్ల నిర్సంలు 5 ఫోకస్ లైట్‌లను శుక్రవారం అందజేశారు. చిన్న మేడారం ఆలయ సహాయక పూజారి చింతల అంజయ్యకు అటిలైట్‌లను గంధమల్ల నిర్సంలు అందజేయగా కృతజ్ఞతలు చెప్పారు. గతంలో కూడా చిన్న మేడారంకు పలు వస్తువులను దాతృత్వం చేసి సహకరించినట్లు ఆయన చెప్పారు.

# శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండల కేంద్రంలోని వివేకానంద స్వామి పొట్టి శ్రీరాముల విగ్రహాల చౌరస్తా వద్ద రాక్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన శరన్నవరాత్రి ఉత్సవాల దుర్గామాత శుక్రవారం శ్రీ గాయత్రీ మాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. రాక్స్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పూజారి చలివేదుల రాజేశ్వర్ శర్మ అమ్మవారి అలంకార విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందజేశారు.



# వరంగల్ డిక్లరేషన్‌లో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**-రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలి**

**-చందుపట్ల సొసైటీలో జరుగుతున్న అక్రమాలపై న్యాయవిచారణ జరిపించాలి**

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో సొసైటీ బ్యాంకు ముందు శుక్రవారం భారతీయ కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో రైతు దీక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. చందుపట్ల సొసైటీలో 8 గ్రామాలకు సంబంధించిన 2900 మందిలోన్లు తీసుకోగా 941 రైతులకు మాత్రమే మాఫీ చేశారని, 113 మంది రైతులకు మాఫీ వచ్చినప్పటికీ రైతుల ఖాతాల్లో జమ చేయలేదని, ఈ విషయమై బ్యాంకు అధికారులను నిలదీయగా సర్వర్ డౌన్ అని కుంటి సాకులు చెబుతున్నారని, సొసైటీ మొత్తానికి 25 శాతం రుణమాఫీ చేసి 100 శాతం చేశామని ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకూ బీజేపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇది ఆరంభం మాత్రమే అని,



రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు వదిలిపెట్టబోమని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు చీరిక సురేష్ రెడ్డి, చందుపట్ల వెంకటేశ్వరరావు, పడమటి జగన్ మోహన్ రెడ్డి, చందా మహేందర్ గుప్తా, వేముల అశోక్, మాయ దశరథ, సురేష్, రైతులు పాల్గొన్నారు.

# ధ్రువీకరణపత్రాల పరిశీలన పక్కగా జరగాలి

**-జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**

*భువనగిరి ప్రభాతవార్త:*

ఉపాధ్యాయ ఎంపిక 2024 కోసం అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ పక్కగా జరగాలని, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే తెలిపారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని వెన్నెల కళాశాలలో ఏర్పాటు చేసిన డీయస్సీ - 2024లో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన జరుగుతున్న తీరును కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ నియామక ప్రక్రియకి సంబంధించిన అర్హత సాధించి అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన పకడ్బందీగా చేపట్టాలన్నారు. మొత్తం 629 మంది అభ్యర్థులకు గాను ఈరోజు వరకు 473 మంది అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన పూర్తి చేయడం



జరిగిందన్నారు. ఇంకా ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు రాకుండా ఉన్న అభ్యర్థులు రేపు ఒక్కరోజు సమయం ఉన్నందున ఎంపికైన అభ్యర్థులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంత్రుల, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

*గుండాల ప్రభాతవార్త:*

సాగునీరు లేక ఎడారిగా మారిన గుండాల మండలానికి సాగునీటిని అందించిన రాష్ట్ర మంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యల చిత్రపటానికి మండలంలోని అనంతారం గ్రామ కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో బిక్కేరువాగులో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షులు కుమ్మరి కుంట్ల రాజారత్నం మాట్లాడుతూ.. నిండు వర్షాకాలంలో రిజర్వాయర్‌లో నీళ్లు ఉండి గుండాల మండలానికి సాగునీరు రాలేని పరిస్థితుల్లో మంత్రుల సహకారంతో స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక దృష్టి సారించి గంధమల్ల చెరువు నుంచి సాగునీటిని విడుదల చేయించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శాశ్వతంగా ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బిక్కేరు వాగు ప్రవహిస్తుందన్న సమాచారం



తెలుసుకున్న అన్నదాతలు పెద్ద సంఖ్యలో వాగు వద్దకు చేరుకొని నది జలాల నీళ్లను నెత్తి మీద చల్లుకొని భగవంతుని ఆశీస్సులను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మ డెన్నిస్ రెడ్డి, రైతులు కెక్కర్ల సోమ నరసయ్య, ఇబ్రహీం, మల్కాపురం వెంకటయ్య, ఇట్టబోయిన ఎర్ర మల్లయ్య, ఇట్టబోయిన రాములు, నూనె ముంతల యాదయ్యతో పాటు భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

*ప్రభాతవార్త బొమ్మలరామారం:*

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి, రృకల శ్రీశైలం అన్నారు. శుక్రవారం మర్యల గ్రామంలో సీపీఎం పార్టీ శాఖ మహాసభ దేశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రృకల శ్రీశైలం హాజరై, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 10 నెలల కాలం అయిందని, ఎన్నికల హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీలలో దాదాపు 418 రకాల హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని చెప్పి ఎన్నికల్లో గెలిచి పది నెలల కాలం అయ్యిందని, వారి హామీలలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం పూర్తిగా అమలు చేస్తూ, మిగతా గ్యారంటీల్లో పూర్తిగా అమలు చేయలేని పరిస్థితి ఉన్నదని విమర్శించారు. ఎన్నికలలో హామీలు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో గ్రామ నూతన కార్యదర్శిగా ముద్దం మధుసూదన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్యారారం వెంకటేష్, నల్లగొండ వెంకటేష్, దేవేందర్ రెడ్డి, ప్యారారం నరసింహ, లక్ష్మి, బండ కొమురయ్య, దొడ్డి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

*ఆలేరు ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పూజారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. చదువు ద్వారా ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు అని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయాలను ఏర్పరచుకొని తన లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు రవీందర్, జూకంటి వెంకటేశ్వర్లు, అంతయ్య, రాములు, పరుశరాములు, అరుణకుమారి, వెంకటరమణ, జితేందర్ రెడ్డి, అబ్బాస్, శ్రీశైలం, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

*ఆలేరు ప్రభాతవార్త:*



సకల జగత్తుకు మూలం దుర్గాదేవి అని, ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత అన్నారు. శుక్రవారం స్థానిక కనకదుర్గ దేవాలయంలో శ్రీ బాలా త్రిపుర సుందరిగా అలంకరణ చేశారు. బీర్ల అనిత హాజరై అమ్మవారిని దర్శించుకొని, వేద బ్రాహ్మణులు అశీర్వచనం చేసి అమ్మవారి చీరను బహుకరణ చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ ప్రారంబోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటీసీ నీలం పద్మ, కౌన్సిలర్ సుమంత రెడ్డి, గుడి కోశాధికారి, భేటీరాములు, పాము అని,త రేణుక లతా, శ్రీనివాస్, శేఖర్, భక్తులు పాల్గొన్నారు.

# అధికారులు డిజిటల్ సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్**

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ పాల్గొని పట్టణంలోని 15వ వార్డు అర్బన్ కాలనీలో క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి సర్వే చేస్తున్న మున్సిపల్ అధికారులతో కలిసి మాట్లాడుతూ.. వార్డు ప్రజలందరూ తమ నివాసాలలో అందుబాటులో ఉండి మీ యొక్క ఆధార్ కార్డుల, కుటుంబ సభ్యులు అందరూ అందుబాటులో ఉండి డిజిటల్ సర్వేకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి.రామాంజుల రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండవరోజు కొనసాగిన న్యాయవాదుల నిరసన కార్యక్రమం



హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 4 ప్రభాతవార్త

హైద్రాబాద్‌లోని మాదన్నపేట పోలీసులు న్యాయవాది ఖలీల్‌పై దాడి చేసి దూషించినందుకు పోలీసుల తీరును నిరసిస్తూ హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు చేస్తున్న నిరసన కార్యక్రమం రెండవరోజు శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ముందుతమ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా న్యాయవాదులపై భౌతిక దాడి పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు చేయడంతోపాటు దాడులు చేస్తున్న వారిపై కఠినమైన శిక్షలు విధించి దండించాలని కోరారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి, సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిలు జిట్టా శ్యాంకుమార్, మారుతిప్రసాద్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చెనగాని యాదగిరి, ఉప్పల గోపాలకృష్ణమూర్తి, ఉదారి యాదగిరి, పిడమర్తి చంద్రయ్య, నాగూర్ బాష, జుట్టుకొండ సత్యనారాయణ, నాగరాజునాయక్, శ్రీనునాయక్, రామినేని వెంకటేష్, గొట్టె ప్రశాంత్, మద్దుల నాగేశ్వరరావు, పసుపులేటి వీరు, మంత్రిప్రగడ నర్సింహారావు, పెండెం సాయిరాం, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## బూరుగడ్డ ఆదివరాహ లక్ష్మినర్సింహ వేణుగోపాలస్వామి చైర్మన్‌గా యరగాని గురవయ్య

**- బాధ్యతలు చేపట్టిన నూతన పాలకవర్గం**



హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 4 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామ ఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానం నూతన చైర్మన్, ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం శుక్రవారం ఆలయ ప్రాంగణంలో పలువురు ప్రముఖులు దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఎం.పి.లక్ష్మణ్‌రావు, పర్యవేక్షణ అధికారి గుజ్జుల కొండారెడ్డి సమక్షంలో జరిగింది. ఆలయ కమిటి చైర్మన్‌గా యరగాని గురవయ్య, ధర్మకర్తలుగా గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్, మెరిగె కవిత, వేముల నర్సింహారావు, కోలా కృష్ణ ప్రసాద్, పెనుబల్లి హనుమంతరావుతోపాటు ఎక్స్ అఫిషియో మెంబర్‌గా ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు పదవీ స్వీకారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, ఈడ్పుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, మాజీ ఎంపిపి నర్సింగ్ వెంకటేశ్వర్లు, కుక్కడపు బాలకృష్ణ, మీగడ నీలమ్మ, జర్నలిస్ట్‌ప్రతినిధులు పాల్గొన్నారు.

## మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ సంబరాలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలో బతుకమ్మ సంబరాల కార్యక్రమంలో భాగంగా మూడోరోజు శుక్రవారం ముద్దపప్పు బతుకమ్మ కార్యక్రమాన్ని మహిళలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పేర్చిన బతుకమ్మలను ఒకచోట ఏర్పాటు చేసి బతుకమ్మ పాటలు పాడుకుంటూ ఉత్సవాలు జరుపుతున్నారు. బంధువులు, ఆప్తులు మూడో రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ఆర్యవైశ్య మహిళలు ముద్దపప్పు బతుకమ్మ పూజలు చేశారు. అనంతరం సమీప నీటి తోటిలో నిమజ్జనం చేశారు. ప్రసాదాల పంపిణీ జరిగింది.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం సింగారం గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చెన్నూరు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా గుర్రాల నరేష్, కార్యదర్శిగా సింగారి పోచయ్య, సహాయ కార్యదర్శిగా జ్యప నర్సింలు, కోశాధికారిగా పారుపల్లి రాంరరెడ్డి, సభ్యులు బోనాల కర్ణకర్, బొల్లు కొమురయ్య, అత్తెల్లి శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, కే.కరుణాకర్ రెడ్డి, కె.బుచ్చయ్య, ఎం.శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## 150 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

చింతలపాలెం అక్టోబర్ 4 ప్రభాతవార్త



అక్రమంగా నిల్వ ఉంచిన 150 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసిన సంఘటన చింతలపాలెం మండలంలో చోటు చేసుకుంది. చింతలపాలెం ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఎర్రకుంటతండా గ్రామంలో చింతలపాలెం పోలీస్, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ వారు ఉమ్మడిగా శుక్రవారం సోదాలు జరపగా భూక్య వీరన్న ఇంటిలో నిల్వ ఉంచిన 5 లీటర్ల ఐడి లిక్కర్, 150 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసి భూక్య వీరన్నపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ దివ్య, పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాక్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్కీడ్రా నిర్వహణ

**-దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎల్రకిక్ స్కూటర్ బహుమతి**


రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట పట్టణ కేంద్రానికి చెందిన రాక్స్ యూత్ అసోసియేషన్ వారు దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లక్కీ డ్రా ఏర్పాటు చేశారు. శుక్రవారం లక్కీ డ్రా స్కీమ్‌ను యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రారంభించారు. రాజాపేటలో ఏర్పాటు చేసిన నవరాత్రి దేవి మాత ప్రత్యేక శిబిరం వద్ద ఎలక్ట్రిక్ స్కూటర్‌ను ప్రదర్శిస్తూ, లక్కీ డ్రా ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. రూ.300లతో ఒక కూపన్ కొనుగోలు చేసి దేవి శరన్ననరాత్రి ఉత్సవాల సందర్భంగా తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని, లేకపోతే అమ్మవారి ఉత్సవాలకు తమ వంతు బాధ్యతగా రూ.300 విరాళం అందజేసిన వారు అవుతారని నిర్వహకులు చెప్పారు. లక్కీ కూపన్ విక్రయం ప్రారంభమైనట్టు చెప్పారు. ఈనెల 13వ తేదీన డ్రా నున్నట్లు రాక్ యూత్ అసోసియేషన్ వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**- గాయత్రిదేవిగా అలంకరించి పూజలు**

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 4 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని కనకదుర్గ దేవి అమ్మవారి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల పూజలు శుక్రవారం అశేష భక్తుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అవమ్మవారిని గాయత్రిదేవి అలంకారంలో ముఖంలో అగ్ని, శిరస్సున బ్రహ్మ, హృదయంలో విష్ణువు, శిఖలో రుద్రుడు కొలువైన తీరుగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచార్యులు దేవీ నవరాత్రి ఉత్సవాల గురించి మాట్లాడుతూ సర్వతత్వ వందేగాయత్రివేద మాతరం అని అమ్మవారిని నిత్యం స్తుతిస్తే మన బుద్దిని మాత సన్మార్గం వైపు నడిపిస్తుందని అన్నారు. పూజా కార్యక్రమంలో భాగంగా ఉదయం మహిళలచే కుంకుమ పూజ, దాత పెండ్యాల శివన్నారాయణ, మంజుల దంపతులు సమర్పించిన వివిధ రకాల పూలచే పుష్పయాగం, బ్రాహ్మణోత్తములచే వేద పఠనం గావించారు. అన్నమయ్య భజన బృందంవారిచే అంగరంగ వైభవంగా గుడి సేవ కార్యక్రమం నిర్వహించారు. పూజల అనంతరం తీర్ధ ప్రసాదాలు కనకదుర్గ సేవా సమాజం కమిటి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళ భక్తులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పోరులో సిపిఎం పార్టీ

**- సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్**

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 4 ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారం పోరుబాటలో సిపిఎం పార్టీ ఎప్పుడు ముందుంటుందని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. మండలంలోని అంజలీపురంలో కొప్పుల నాగమ్మ ఆధ్వర్యంలో పలువురు సిపిఎం పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాతో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేసేది సిపిఎం పార్టీ అని, ప్రజా పోరాటాలకు గ్రామీణ ప్రజలు మద్దతు పలకాలన్నారు. ఇల్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. సిమెంట్ పరిశ్రమల్లో స్థానికులకే అవకాశం ఇవ్వాలని కోరారు. హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రిని మెడికల్ కాలేజీగా మార్చాలని కోరారు.

## ఘనంగా గోమాతకు పూజా కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 4 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం గోమాతకు గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వీరారెడ్డి దంపతులు, కొప్పుల నర్సిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శోగాని రాములు, మంచాలశ్రీధర్, వేదుల రమేష్, భాస్కర్‌రావు, రాములు, శ్రీరాం, విజయ, గోపిలకు ఆలయ కమిటివారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణ్‌రావు, ఆలయ చైర్మన్ గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిరిపిశెట్టి హరీష్, మెరిగె కవిత, వేముల నర్సింహారావు, కోలా కృష్ణప్రసాద్, హనుమంతరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ఆలయ సిబ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలి

**గాదరి కిషోర్‌కుమార్‌కు ఎమ్మెల్యే మందుల సామెల్ హెచ్చరిక**

*తుంగతుర్తి 04 ప్రభాతవార్త*

సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అసత్య ఆరోపణలు మానుకోవాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తాను చీమకు కూడా హాని చేయని వ్యక్తినని తనకు నాగరాజు కేసుకు ఏలాంటి సంబంధం లేదన్నారు. గాదరి కిషోర్‌కుమార్ తనపై చిల్లర రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. చీమకు కూడా హాని చేయని తనపైన తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటూ పోతే ప్రజా క్షేత్రంలో తగిన బుద్ధి చెప్తామని అన్నారు. పేద కార్మికుల కష్టాలను రక్తంలా పీలుస్తూ వారిపైనే దొంగతనం మోపి వారిని మానసిక క్షోభకు గురి చేస్తూ వారికి జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న గొలుసుల వెంకన్నపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. నాగరాజు కేసుకు నాకు ఏలాంటి సంబంధం లేదని కార్మికుల పొట్టను కొట్టిన వెంకన్నను వెంటనే అరెస్టు చేయాలని కోరారు. నేను ఎమ్మెల్యే దగ్గర నుండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే కాంక్షతో అహర్నిశలు కృషి చేస్తున్న నా ఎదుగుదలను చూసి బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వీటిని పూర్తిగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు తనపై అసత్య ఆరోపణలు చేయడం మానుకొని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.




## అంగన్‌వాడీ కేంద్రంలో బతుకమ్మ సంబరాలు

*తిరుమలగిరి 04 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఆదర్శనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కందుకూరి మంగమ్మ ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలోని మహిళలు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకోవాలని కోరారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ గిలకత్తుల కవిత, అంగన్‌వాడీ హెల్పర్ బోడ్ల రాములమ్మ, అంగన్‌వాడీ పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి సీపీఎం పార్టీ పోరాటంతోనే సాధ్యం

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

నూతనంగా ఏర్పడిన అడ్డగూడూరు మండల అభివృద్ధి సీపీఎం పార్టీ పోరాటంతోనే సాధ్యమవుతుందని సీపీఎం పార్టీ భావిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మార్ ఫంక్షన్ హాల్లో సీపీఎం మండల మూడవ మహాసభ మండల కార్యదర్శి బబ్బురు అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండల సమగ్ర అభివృద్ధిపై సీపీఎం దృష్టి కేంద్రీకరించాలని మహాసభలో నిర్ణయించామని తెలిపారు. సమస్యలు పోరాడితేనే సాధ్యమని, పైరవీలతో సాధ్యం కావని సూచించారు. ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నవంబర్‌లో మొత్తం ప్రజల్లోకి వెళ్లి ఇంటింటికి సీపీఎం అనే కార్యక్రమం చేపడుతామని అన్నారు. నవంబర్ నెల పోరాటం మాసంగా తీర్చిదిద్దాలని, అందుకు అనుగుణంగా ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. తొలుతగా సీపీఎం జెండాను ఆయన ఎగరవేశారు. సీపీఎం మండల నూతన కమిటీని మహాసభ ఎన్నుకుంది. మండల కార్యదర్శిగా బుర్రు అనిల్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి పాండు, మండల నాయకులు వల్లంబట్ల శ్రీనివాసరావు, భూపతి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## అక్కన్న మాదన్న దేవాలయాలను సందర్శించిన అదనపు కలెక్టర్ గంగాధర్

*బీబీనగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలంలోని మహాదేవపురంలోని అక్కన్న మాదన్న దేవాలయం శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి, ఉమామహేశ్వర స్వామి ఆలయాలను శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్‌రావు సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుటుంబ డిజిటల్ కార్డు ఇంటింటి సర్వేను గ్రామంలో పర్యటించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దండెం ప్రభాకర్, ఎంపిడిఒ, ఎంపిఒ తదితరులున్నారు.

## ఘనంగా అటుకుల బతుకమ్మ వేడుకలు

*బీబీనగర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త*

బీబీనగర్ పట్టణ మాజీ సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా నివాసంలో ఎంగిలిపూల బతుకమ్మ మొదలుకుని వరుసగా 9 రోజులు తెలంగాణ మహిళలు బతుకమ్మ ఆడుతూ సద్దుల బతుకమ్మతో ముగింపు పలికే ఈ పండుగల విశిష్టతలు తెలుపుటలో భాగంగా శుక్రవారం ముద్దపప్పు బతుకమ్మ సందర్భంగా తీన్మార్ వార్తల ఫేం సావిత్రి బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. అనంతరం ఎంప్లాయ్ కాలనీలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆటా.. పాటల్లో పాల్గొన్నారు.



## లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా వైద్యులుగా పనిచేస్తున్న ఇద్దరు సహోద్యోగ ఎస్టీ, బీసీ మహిళలను తన అధికార హోదాను అడ్డుపెట్టుకుని లైంగికంగా వేధించిన సంఘటన కేసులో నిందితుడు డాక్టర్ దురిశెట్టి కాళిదాసాచారి తండ్రి కృష్ణమాచారి డిఎంహెచ్ఒ జిల్లా హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్‌లో జరిగిన సంఘటనకు సంబంధించి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించడం జరిగింది. స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో యు/ఎస్ 354(ఏ), 354(డీ) ఐపీసీ, సెక్షన్ 3(1), (డబ్ల్యూ) ఎస్సీ ఎస్టీ చట్టం, టౌన్ పీఎస్ ఎస్‌సీ నెం: 167/2018 ప్రకారం నల్గొండలోని గౌరవ ఎస్సీ ఎస్టీ కోర్టు శుక్రవారం దోషిగా నిర్ధారించి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3వేల జరిమానా విధించారు.

## కొనసాగుతున్న కుటుంబ సర్వే

*త్రిపురారం,4అక్టోబర్,ప్రభాతవార్త:*



ఫ్యామిలీ డిజిటల్ కార్డు కొరకు మండలంలోని కొణతాలపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహిస్తున్న సర్వే కొనసాగుతున్నట్లు సర్వే బృందం లీడర్లు తహసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపిడిఓ కున్‌రెడ్డి విజయకుమారిలు తెలిపారు. సర్వేలో భాగంగా శుక్రవారం సర్వే బృంద సభ్యులు ఇంటింటికీ తిరిగి కుటుంబ సర్వేను నిర్వహించారు.గ్రామంలోని బేస్ డేటా ప్రకారం మొత్తం 200 ఇండ్లకుగాను ఇప్పటివరకు 130 ఇండ్లు ,నూతనంగా గుర్తించిన 45 కుటుంబాలను సర్వే చేసినట్లు వారు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్ధేశించిన సమాచారాన్ని సర్వేలో పొందుపరుస్తున్నట్లు మిగిలిన కుటుంబసభ్యులు సర్వే బృందానికి సమాచారం ఇచ్చేందుకు అందుబాటులో ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోబృంద సభ్యులు ఏఆర్ఐ సంతోష్, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్,జూనియర్ సహాయకులు రమేష్,మహేష్,ముత్యమమ్మ,పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీప్రసాద్, మాతంగి నవీన్, జ్యోతి, సతీష్‌రెడ్డి,తదితరులు ఉన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్మెన్

*తిరుమలగిరి 04 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం తెలంగాణ చౌరస్తాలో దుర్గాదేవి మండపం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గాయత్రి దేవి రూపంలో ప్రజలకు అమ్మవారు దర్శనమిచ్చారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు అమ్మవారికి నైవేద్యాలు మంగళహారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నరేష్, కందుకూరి అంబేద్కర్, రాపాక సోమేష్, జమ్మిలాల్, అబ్బాస్, వంశీ, రషీద్ మహిళ భక్తులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకున్న కౌన్సిలర్

*నాగార్జునసాగర్ 04 ప్రభాతవార్త*



నందికొండ మున్సిపాలిటీ పరిధి హిల్ కాలనీ 1వ వార్డులో నెలకొల్పబడిన దేవి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఆ వార్డు కౌన్సిలర్ రమావత్ మంగతనాయక్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. నవరాత్రి వేడుకల్లో భాగంగా 2వ రోజు తెల్లవారుజాము నుండి భవాని మాలదారులతో పాటు భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో సందేహాలు ఉంటే సభలో తెలియజేయాలి

మెళ్లచెరువు అక్టోబర్ 4 ప్రభాతవార్త

మండలంలో శు క్రవారం ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ (సోషల్ అడిట్) ఓపెన్ ఫోరం కార్యక్రమాల్లో భాగంగా మేళ్లచెరువు, వెంకట రామాపురం, ఎర్రగట్టుతండా, వెల్లటూరు, కప్పలకుంటతండా, మంగ లికుం టతండా, నల్లబండగూడెం, రేవూరు, రామాపురం, యతి రాజపురంతండా, రామాంజనేయతండా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఉపాధి హామీ గ్రామసభలు జరిగాయి. ఈ సభల్లో సామాజిక తనిఖీ ఎస్ఆర్‌సి మొగులోజు సాంబశివచారి మాట్లాడుతూ 2023-24 ఆ ర్థిక సంవత్స రం ఉపాధి హామీ పనులు సామాజిక తనిఖీ పరిశీలన కార య్రక్రమంలో భాగంగా గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులన్నీ సభలలో వివరిస్తున్నామని సందేహాలు, అనుమానాలు, పనిలో తేడాలు ఉన్నట్లయితే వెంటనే సభలో తెలియజేయాలని కోరారు. 5వ తేది శనివారం మండల పరిషత్ ప్రాంగణంలో మండల స్థా యి ఉపాధి హామీ ప్రజావేదిక నిర్వహిస్తామని తెలిపారు. అన్ని గ్రామాల్లో, అని న సభల్లో సోషల్ ఆడిట్ బృందం ఉపాధి



హామీ పనులను చదివి వివరించారు. ఈ సభలలో డిఆర్‌పిలు రాజు, సత్యనారాయణ, యాకలక్ష్మి, శ్రీనివాస్, రాఘవేంద్రర్, జైహింద్, యాకయ్య, ముఖేష్, ఆంజనేయులు, కవిత, తేజశ్రీ, మాధురి, లక్ష్మి తోపాటు అన్ని గ్రామాల కార్యదర్శులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# దసరా బోనస్ అందజేత

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు గొర్ల కాపరి సహకార సంఘం సభ్యులు దసరా వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం స్థానిక గుడి ఆవరణ ముందు గొర్ల కాపరి సహకార సంఘం జిల్లా అధ్యక్షులు జల్లి నరసింహులు ఆధ్వర్యంలో గొర్ల కాపరి సంఘం 282 మంది సభ్యులగాను, ప్రతి ఒక సభ్యునికి 8,500 దసరా బోనస్ అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గొర్ల కాపరి సహకార సంఘం 2015 స్థాపించిన దగ్గర నుండి నేటి వరకు రూ.50లక్షల జమ చేశామని తెలిపారు. దసరా సభ్యులకు 20 లక్షలు బోనస్ అందజేశామని అన్నారు.



అనంతరం సంఘం సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, మండల రామ్మూర్తి, కొన్ని మల్లేష్, జూకంటి ఉప్పలయ్య, ఎమ్మె కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిళ్లు నుండి బయటపడానికి జిమ్ ఒక వరం: బీర్ల

ప్రభాతవార్త బొమ్మలరామారం:

మానసిక ఒత్తులు నుండి బయటపడానికి జిమ్ సెంటర్ యువకులకు, పెద్దవారికి ఒక వరంగా ఉంటుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని చీకటి మామిడి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్‌ను, నందిని చికెన్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో కట్ట శ్రీకంత్ గౌడ్, శివ యువజన సంఘం ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాముల నాయక్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు చీర్ల రాజేశ్వర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ రామస్వామి, శ్రీహరి నాయక్, బైసు రాజేశ్, ఫైలెట్ రాజు



నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు బోర్ర కృష్ణ, నరసింహా నాయక్, లక్ష్మణ్ నాయక్, ఈశ్వర్ గుండు నాయక్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు పెరిగిన కూలి రేట్లు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా సివిల్ సప్లయి కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల కూలి రేట్లు పెరిగాయని ఏఐటియూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.ఇమ్రాన్ తెలిపారు. పట్టణంలోని సివిల్ సప్లయి గోడౌన్ వద్ద శుక్రవారం హమాలీలు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హమాలీ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని, అనేక సార్లు ధర్నాలు చేసి ప్రభుత్వం దృష్టికి వెల్లిన సందర్భంగా సివిల్ సప్లయ్ భవన్‌లో తెలంగాణ సివిల్ సప్లయిస్ డిపార్ట్మెంట్ కమీషనర్ డి.ఎస్ చౌహాన్, జిఎంపిడీఎస్ అలివేలు మంగ, మార్కెటింగ్ జిఎం భాస్కర్, ప్రొక్యూర్‌మెంట్ జిఎం నాగేష్‌రాజ్, ఫైనాన్స్ జిఎం సరితలతో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, ఇతర నాయకులతో చర్చలు జరిపి హామాలీ కార్మిక సంఘాల డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించటంతో చర్చలు సఫలం అయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీవిల్



సప్లయి హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, నాయకులు పాపగళ్ల శంకరయ్య, గౌరవంతుల శ్రీనివాస్, పురుగుల రవి, వల్దస్ నర్సింహా, పిన్నం జగన్, బొజ్జ గణేష్, కిష్టయ్య, ఇటుకల వెంకటేష్, స్వామి, నర్సింహా, కృష్ణ, మైసయ్య, మల్లేష్, స్వామి, మంగ చంద్రయ్య, నరేష్, కరుణాకర్, వంశీ, స్వీపర్లు శోభ, శారద తదితరులు పాల్గొన్నారు.

# నందనం చెరువులోకి బునాదిగాని కాలువ ద్వారా సాగునీరు అందించాలి

### -రైతులందరికీ రెండు లక్షలు రుణమాఫీ చేయాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

బునాదిగాని కాల్వ ద్వారా అనాజిపురం చెరువు నింపి నందనం చెరువులోకి సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ అన్నారు. శుక్రవారం నందనం గ్రామ శాఖ మహాసభలో వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. షామీర్పేట నుండి వచ్చే నీటిని పునాదిగాని కాలువ ద్వారా భువనగిరి చెరువును నింపి లింకు కాలువ ద్వారా అనాజిపురం చెరువు ద్వారా నందనం చెం ువులోకి సాగునీరు తీస ుకు రావడం వల్ల ఈ ప్రాంత రై తాం గం కరువకు దూరం అవ ుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మ ండల కార్యదర్శి వర్గ సభ్యులు



ఎదునూరి మల్లేశం, సంఘం జిల్లా అథ్యక్షులు సిరిపింగ ప్రకాష్, మండల కమిటీ సభ్యులు కొండాపురం యాదయ్య, కొల్లూరి సిద్దిరాజు, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, లచ్చిరెడ్డి, ఆంధ్రయ్య, కొల్లూరు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగాయత్రి దేవి అలంకరణతో పూజలు అందుకున్న దుర్గాదేవి

మెళ్లచెరువు అక్టోబర్ 4 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆ లయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాల యంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో దసరా నవరాత్రుల ఉత్స వాల కార య్రక్రమంలో భాగంగా శుక్రవారం సామూహిక కుంకుమార్చనలు, అభిషేకములు, హా రతులు, గుడి సేవలు, దైవనామ స్మరణ భజనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. అమ్మవారికి అల్లం గారెలతో పాలు, 5 రకాల ప్రసాదములను ఆరగి ంపు చేసి భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, ధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచారు ్యలు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచారు ్యలు, చెట్లూరి వాసుదేవాచార్యులు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, జ్యోష్యుల శ్రీరామచ ంద్రమూర్తి, బొర్ర రాజగోపాలం, వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం

నేరేడుచర్ల అక్టోబర్ 4 ప్రభాతవార్త



నేరేడుచర్లలో శుక్రవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 26వ ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరబండి భవన్‌లో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు కొదమగుండ్లనగేష్, కుంకు తిరుపతయ్య, ఎడ్ల సైదులు, నీలా రామ్మూర్తి, డి.జానకిరాములు, రాము, శ్రీను, గుర్రం ఏసు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి కృషి చేయాలి:

## ఎంపీడీవో ఉమాదేవి

పెద్దవూర, అక్టోబర్ 4 ప్రభాతవార్త:



అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, వీధిలైట్ల ఏర్పాటు, ఉపాధీహామీ పనుల గుర్తింపు, వచ్చే సంవత్స రానికి నర్స రీ ఏర్పాటు, వాటర్ ట్యాంకుల క్లీనింగ్, గ్రామపంచాయతీల రికార్డుల నిర్వహణ, గ్రామంలో అంతర్గత రోడ ్ల మరమ్మతులు ఇతర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎపీవో వెంకటేశ్వర్లు, అధికారులు, గ్రామప ంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు

పెద్దవూర, అక్టోబర్ 4 ప్రభాతవార్త:

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వ ర్యంలో పెద్దవూర మం డలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్ర వారం బతుకమ ్మ సంబ రాలు ఘనంగా నిర్వ హిం చుకున్నారు. బతుకమ్మ వేడుకల్లో వైద్య సిబ్బంది తీరొక్క పూలతో అంద ంగా అలంకరించి బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ



పాటలు పాడి ఆనందంగా గడిపారు. ఈ కార య్రక్రమంలో డాక్టర్ నగేష్, తహసీల్దార్ సరోజ పావని, ఎంపీడీవో ఉమాదేవి, సీహెచ్‌వో శ్రీ నివాస్, సూపర్‌వైజర్ స్వర్ణకుమారి, ఏఎన్ఎంలు గంగాబాయి, రేణుక, లక్ష్మి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రీయల్ హబ్‌తో ఉద్యోగ అవకాశాలు



- పార్క్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్



**తుంగతుర్తి 04 ప్రభాతవార్త:** తుంగతుర్తి మండల కేంద్రంలోని వెలుగుపల్లి గ్రామ శివారులో 365 జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించి శుక్రవారం శాసన సభ్యులు మందుల సామెల్ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌తో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో ఇండస్ట్రీయల్ హబ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎక్కడ కూడా ఇండస్ట్రీయల్ హబ్ లేకపోవడంతో మండలంలో దానికి అంకురార్పణ జరుగుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుతో అర్హత గల స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడనుండగా ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన విద్యుత్, నీటి సౌకర్యం, రహదారుల ఏర్పాటు తదితర సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. అనుకున్న విధంగా ఇండస్ట్రీయల్ హబ్ ఏర్పాటు చేసిన పక్షంలో ఈ ప్రాంతం ఊహించని విధంగా అభివృద్ధి చెందడంతో పాటు ఇక్కడి భూముల ధరలు సైతం ఆకాశాన్నంటే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా ఇండస్ట్రీయల్ జిఎం నాగరాజు, తహసీల్దార్ దయానంద్, ఎంపిడిఓ శేషగిరిరావు, సుంకరి జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీదేవి అలంకరణలో అమ్మవారి దర్శనం



**పెన్‌పహాడ్,4అక్టోబర్,ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలతోపాటు ధూపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రులలో భాగంగా 2వ రోజు అశ్వయుజ మాస శుద్ధ విదియ నేపథ్యంలో అమ్మవారు గాయత్రిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.వేద పండితులు మొకరాల నరేందర్ ప్రవంతిల వేదమంత్రోచ్ఛరణలమధ్య పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశవులు, మాజీ జెడ్పీటిసి పిన్నమనేని కోటేశ్వర్‌రావు, గ్రామశాఖ అధ్యక్షులు దొంగరి సైదులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితోపాటు బిట్టు కోటేశ్వర్‌రావు, గోపగాని సందీప్,దొంగరి సోమేశ్వర్‌రావు, పిన్నని సైదులు,ఆర్తి కోటయ్య,ఆర్తి శ్రీను,పిన్నని సందీప్, గోపగాని శ్రీనివాస్,గుగ్గిళ్ళ శాంసన్,మనోజ్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడికి గురి కావొద్దు

- వైద్యుడు దేవుడితో సమానం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు ఏ.జయరాజు



**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, న్యాయవాదుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఎయిమ్స్ వైద్యశాల సహకారంతో జిల్లా కోర్టు ఆవరణలో ఉచిత వైద్య, ఆరోగ్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఎ.జయరాజు ప్రారంభించగా, మొత్తం 134 మంది ఉచిత వివిధ వైద్య సేవలు పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యుడు దేవుడితో సమానమని, నేటి సమాజంలో మనుషులు సరైన ఆహార నియమం, వ్యాయామం లేక పని వత్తిడితో తన శరీర ప్రవృత్తిని అర్థం చేసుకోలేక నానా రుగ్మతలకు లోనవుతున్నాడని, ఏదేని అనారోగ్యానికి గురైనప్పుడు మాత్రమే వైద్య చికిత్సకు పోకుండా, ఆరోగ్య నియమాలు పాటిస్తే శరీరం, మనస్సు తద్వారా దైనందిన జీవన పోరాటం సులభమవుతుంది తెలిపి, న్యాయ సేవ అధికార చట్టం లక్ష్యాలలో ప్రతి ఒక్కరికి రాజ్యాంగ ఫలాలు అందాలని, దీనికై ప్రతి నెల కార్యాచరణ ప్రణాళిక ఉంటుందని, దీనిలో భాగంగా ఈ వైద్య, ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడమైందని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.హరినాథ్ ఎయిమ్స్ ఆసుపత్రి స్టాండింగ్ కౌన్సిల్ వేముల అశోక్ మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరాల ద్వారా వైద్య సేవలే కాకుండా ఆరోగ్యంపై అవగాహన కలుగుతుందని, శిబిరం ద్వారా అందరితో పాటు కక్షిదారులు కూడా ఉచితంగా వైద్య సేవలు పొందారని, ఇట్టి శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఎయిమ్స్ వైద్యశాల వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎయిమ్స్ డాక్టర్లు వాహిణి, చంద్రమౌళి మాట్లాడుతూ.. గ్రామాలలో, పట్టణాలలో, కమ్యూనిటీ కేంద్రాలలో సంస్థ అధికారుల సూచనల మేరకు తమ సంస్థ ద్వారా ఎన్నో వైద్య సేవలు ఇట్టి శిబిరాల ద్వారా అందజేస్తున్నామని, నేటి శిబిరంలో మొత్తంగా 20 మంది వైద్య బృందం సేవలు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి, ఇంచార్జ్ కార్యదర్శి వి.మాధవిలత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, ఎయిమ్స్ వైద్య బృందం, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.జయ, ముఖ్యకార్యదర్శి కె.కృష్ణ, ట్రెజరర్ జె.శివకిరణ్, న్యాయవాదులు, పోలీసులు, కక్షిదారులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీ రఘువీర్‌రెడ్డి



**నిడమనూరు, అక్టోబరు 04, ప్రభాతవార్త:** ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ రఘువీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నిడమనూరు మండలం బొక్క మంతలపహాడ్ గ్రామంలో పుట్టా ప్రభాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, రంగశాయిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వంద మందికి పైగా కంటి ఆపరేషన్లు చేసి చూపులేనివారికి చూపు రావడంతో ఆయన డాక్టర్లకు అభినందనలు తెలిపారు. చెన్నై వెళ్లి రావడానికి ఖర్చులు తానే భరిస్తానన్నారు. అనంతరం ఆయన కంటి పరీక్షలు చేసుకున్న వారితో మాట్లాడారు. దీంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. డాక్టర్లను ఎంపీ సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్‌నాయక్, శివ మారయ్య, మంజుల, శ్రీను, నరేందర్‌రెడ్డి, రాజారమేష్, అంకతి సత్యం తదితరులు ఉన్నారు.

## డిజిటల్ కార్డు సర్వే పూర్తిస్థాయిలో పక్కాగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం జారీ చేయనున్న డిజిటల్ కార్డు సర్వే పూర్తిస్థాయిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో గల పైలెట్ వార్డు అయిన 8వ వార్డును కలెక్టర్ పరిశీలించారు. సర్వే తీరును పరిశీలించి అధికారులకు తగిన సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కుటుంబంలో ఉన్న వ్యక్తుల పేర్లు, జండర్, పుట్టిన తేదీ, వయస్సు, కుటుంబంతో ఉన్న సంబంధం, ఆధార్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా ఏ ఒక్కటి మిస్ కాకుండా నమోదు చేయాలన్నారు. సర్వే చేయడానికి ప్రత్యేకంగా నియమించిన బృందాలు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా సర్వే చేయాలని బృంద సభ్యులను ఆదేశించారు. మున్సిపాలిటీలో ఎనిమిదవ వార్డులో రెండు టీంలు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పైలెట్ వార్డులో 210 కుటుంబాలు ఉన్నాయని, అందులో 65 కుటుంబాలను సర్వే పూర్తి చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అజయ్‌కుమార్ రెడ్డి, తహసిల్దార్ దేశ్య నాయక్, టీం సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటిని, ప్రతి కుటుంబాన్ని కవర్ చేయాలి



- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

- కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే పరిశీలన



**నల్లగొండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** పైలెట్ పద్ధతిన నిర్వహిస్తున్న కుటుంబ డిజిటల్ కార్డు సర్వే సందర్భంగా ప్రతి ఇంటిని, ప్రతి కుటుంబాన్ని కవర్ చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సర్వే బృందాలను ఆదేశించారు. గురువారం ప్రారంభమైన కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన నల్లగొండ మున్సిపల్ పరిధిలోకి వచ్చే నాల్గవ వార్డు కేశరాజుపల్లి హ్యాపీ హోమ్స్, కేశరాజుపల్లిలో తనిఖీ చేశారు. నల్లగొండ మున్సిపాలిటీలో నల్లగొండ ఇన్‌చార్జ్ ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ ఆధ్వర్యంలో కుటుంబ డిజిటల్ కార్డు సర్వే నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. కేశరాజుపల్లిలోని కుటుంబాలు, గృహాలు శుక్రవారం మధ్యాహ్నం వరకు సర్వే చేసిన కుటుంబాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బేస్ డేటా ఆధారంగా సర్వే నిర్వహించాలని, సర్వేలో ఎట్టి పరిస్థితుల్లో ఏ ఇంటిని వదిలి పెట్టకూడదని, అలాగే ఏ కుటుంబాన్ని వదలరాదని అన్నారు. ఏ రోజు డేటాను ఆ రోజే నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. ఫోటోలు తారుమారు కాకుండా చూసుకోవాలన్నారు. అలాగే కుటుంబాల వివరాల సేకరణ సందర్భంగా కొత్త కుటుంబాల నమోదు, ఎవరైనా వివాహాపై వెళ్లిపోయిన వారి తొలగింపు వంటివి ఎంట్రీ చేయాలన్నారు. ఏ రోజు పని ఆ రోజే పూర్తి కావాలని, ఎట్టి పరిస్థితులలో నిర్దేశించిన సమయానికి సర్వే పూర్తి చేయాలని చేసేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.